/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శనివారం • 10-06-2023 • సంపుటి:7 • సంచిక: 130 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యైష్ఠ మాసం, శనివారం, తిథి : సప్తమి మ.02.02 వరకు, నక్షత్రం: శతభిష , మ : 03.39 వరకు, వర్జ్యం: రా.09.45-11.16 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.29-08.21 వరకు, రాహుకాలం: ఉ.09.00-10.37 వరకు


## డాక్యుమెంట్ల కేసులో ట్రంప్‌పై నేరారోపణలు..



**కోర్టుకు హాజరుకానున్న అమెరికా మాజీ అధ్యక్షుడు**

మియామి : రహస్య పత్రాల కేసులో అమెరికా మాజీ అధ్యక్షులు డొనాల్ ట్రంప్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ విషయాని ట్రంప్ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. కాగా న్యాయ శాఖ ..మిగతా 2లో



2

## డ్యామ్‌ను పేల్చేయడంతో నీట మునిగిన ఉక్రెయిన్

**ఉక్రెయిన్ సిటీపై రష్యా బాంబుల వర్షం**

## పది సంవత్సరాల పసికూన

# తెలంగాణ

## వికలాంగులకు రూ.1000 పెన్షన్ పెంపు

వచ్చే దసరా బోనస్ 700 కోట్లుగా ప్రకటన

- వచ్చే నెల నుంచే పెంచిన మొత్తం అందచేత
- సింగరేణి కార్మికులకు ముందే వచ్చిన దసరా
- సింగరేణిని కాపాడుకున్న ఘనత తమదే
- మంచిర్యాల వేదికగా సిఎం కేసీఆర్ వరాల జల్లు
- ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతూ ముందుకు
- దేశానికి దిశా నిర్దేశం చేసేలా పలు పథకాలు
- త్వరలోనే ఆసిఫాబాద్ కలెక్టరేట్ ప్రారంభిస్తాం
- మంచిర్యాల కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో కేసీఆర్

బీసీల్లోని కులవృత్తులు, చేతి వృత్తి కులాల వారికి ఆర్థికసాయం' పథకాన్ని మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు..

వివరాలు 2



## భారత్‌కు అపార ఐటి పరిజ్ఞానం ఉంది

**సామ్ ఆల్టమన్‌తో మోడీ కీలక భేటీ**

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు కృత్రిమ మేధ ఆవిష్కరణలు సాంకేతిక రంగాన్ని బాగా ప్రభావితం చేస్తున్నాయి

ఎఐ వల్ల భారతీయ సాంకేతిక పరిజ్ఞానం మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసం 2

## కాంగ్రెస్‌లోకే పొంగులేటి



**అనుచరుల భేటిలో ఇండికేషన్**

**హైదరాబాద్‌లో ప్రకటిస్తానని వెల్లడి**

**12న అధికారికంగా ప్రకటించే ఛాన్స్**

ఖమ్మం, జూన్ 9 (మనం బ్యూరో) : కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరనున్నారు. ఈ మేరకు ఖమ్మంలో శుక్రవారం జరిగిన ప్రధాన అనుచరుల సమావేశలో ఆయన ఇండికేషన్ ఇచ్చేశారు. తొలుత సభలో మాట్లాడిన వారంతా కాంగ్రెస్‌లో చేరడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పారు. అనుచరుల ఆకాంక్షల మేరకు తన నిర్ణయం ఉంటుందని చెప్పారు. పరోక్షంగా కాంగ్రెస్‌లోనే చేరుతున్నట్లు ప్రకటించి అనుచరులను ఉత్సాహ పరిచారు. ఐదు నెలలుగా పొంగులేటి ఏ పార్టీలో చేరతారనే ఊహగానాలకు దాదాపు తెరపడినట్లయింది. ఖమ్మంలో తన ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రధాన అనుచరులతో సమావేశమయ్యారు. అందరి ..మిగతా 2లో

## ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని రాష్ట్రం మనదే

**తెలంగాణలో అన్ని కులాల అభివృద్ధికి రాష్ట ప్రభుత్వం సంక్షేమ పథకాలు**

11

**రెండో విడుత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి గుంటకండ్ల**





## గాడ్సే, ఆప్టే పుత్రులు ఎవరో ?..

**ఫడ్నవీస్ వ్యాఖ్యలపై ఓవైసీ ఫైర్..**

కొల్లాపూర్‌లో కొందరు యువకులు ఔరంగజేబు, టిప్పు సుల్తాన్లను కీర్తిస్తూ వాట్సప్ స్టేటస్లను పెట్టడం వివాదాస్పదమైంది 2



## మణిపూర్‌లో ఇంటర్నెట్ ఎత్తివేత

**విచారణకు సుప్రీం వెకేషన్ బెంచ్ తిరస్కరణ**

ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను సవాలు చేస్తూ దాఖలైని పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది 2

## కేసీఆర్ అవినీతి, అక్రమాలను బద్దలు కొడతాం

- కర్ణాటక తరహాలో తెలంగాణలోనూ విజయం
- తెలంగాణతో పాటు, దేశంలోనూ కాంగ్రెస్ జెండా
- సెప్టెంబర్ 17ననే మేనిఫెస్టో విడుదల చేస్తాం
- ధరణి పోర్టల్‌ను ఖచ్చితంగా రద్దు చేస్తాం
- దమ్ముంటే అక్రమాలపై చర్చకు రావాలి
- యూత్ కాంగ్రెస్ సమావేశంలో రేవంత్ వెల్లడి

వివరాలు.. 2లో





## మహారాష్ట్ర రాజకీయంలో కలకలం..

చంపేస్తామంటూ మరో నేతకు బెదిరింపులు..

వివరాలు.. 2లో

**మంచిమాట**

మనం గెలవడమంటే
మనుషులను కాదు
మనస్సులను గెలవాలి
ముందుకు వెళ్ళడమంటే
నెట్టుకుంటూ కాదు
నలుగురిని కలుపుకుంటూ
వెళ్ళడమే నిజమైన విజయం

**శుభోదయం**

## కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగం

బీజేపీకి సంస్కారం, సంక్షేమం రెండూ తెలియవు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వివరాలు.. 2లో

## బట్టబయలైన బిజెపి బూటకాల ఫ్యాక్టరీ !

రాజదండంపై కల్పిత కథను అల్లారంటూ కాంగ్రెస్ విమర్శ



## మహారాష్ట్ర రాజకీయంలో కలకలం..

మహారాష్ట్ర, జూన్ 9: ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్కు బెదిరింపు కాల్స్ రావడం మహారాష్ట్ర రాజకీయంలో కలకలం రేపింది. అయితే.. తాజాగా శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్..తనకూ, తన సోదరుడు ఎమ్మెల్యే సునీల్ రౌత్కు కూడా బెదిరింపు కాల్స్ వచ్చాయని చెప్పారు. చంపేస్తామంటూ దుండగులు బెదిరించినట్లు పేర్కొన్నారు. బెదిరింపులకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపక్షాలను భయాందోళనకు గురిచేసేందుకే దుండగులు ఈ చర్యకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కూడా ఇలాంటి బెదిరింపులను కోరుకుంటోందని విమర్శించారు. ఇలాంటి బెదిరింపులకు భయపడబోనని గతంలోనూ ఇలాంటివే వచ్చాయని ఆయన అన్నారు. దీని వెనుక 40 మందితో కూడిన సూపర్ పవర్గా పిలిచే ఓ అదృశ్య శక్తి దాగి ఉందంటూ భాజపాపై పరోక్ష విమర్శలు చేశారు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## మణిపూర్లో ఇంటర్నెట్ ఎత్తివేత

న్యూఢిల్లీ, జూన్ 9 : హింసాకాండకు గురైన మణిపూర్లో ఇంటర్నెట్ షట్డౌన్ను సవాలుచేస్తూ దాఖలైని పిటిషన్ను విచారించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది. 'ఇప్ప టికే ఈ విషయం హైకోర్టులో ఉండగా, మళ్లీ ఈ డుప్లికేట్ వినతి ఎందుకు? కోర్టు తిరిగి తెరుచుకున్నాక రెగ్యులర్ ధర్మాసనం ముందుకు ఇది రాగలదు' అని వెకేషన్ బెంచ్ న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, రాజేశ్ బిండాల్ తెలిపారు. సుప్రీంకోర్టు జూలై 3న తిరిగి తెరుచుకోనున్నది. పిటిషనర్ల తరఫున ధర్మాసనం ముందు హాజరైన న్యాయవాది షాదాన్ ఫరాసత్ 35 రోజులుగా మణిపూర్లో ఇంటర్నెట్ మూసివేసి ఉందన్నారు. మణిపూర్ రాష్ట్రం తరఫున హాజరైన న్యాయవాది రమేశ్ కుమార్ వాదనలు వినిపిస్తూ ఇప్పటికే మణిపూర్ హైకోర్టులో ఐదు పిటీషన్లు పెండింగ్లో ఉన్నాయని, అవి ఇంటర్నెట్ నిషేధాన్ని కూడా సవాలు చేస్తున్నాయన్నారు. అప్పుడు ధర్మాసనం తాజా పిటిషన్ నిర్ణీత సమయంలో మాత్రమే రావాలని పేర్కొంది. ణిపూర్లో మే 3న మొదలైన మెయిటీ, కుకీల తెగల ఘర్షణ కారణంగా ఇప్పటి వరకు కనీసం 102 మంది చనిపోయారు, 300 మందికి గాయాలయ్యాయి, 40వేల మంది నిరాశ్రయులయ్యారు. కాగా మణిపూర్ ఇంటర్నెట్పై నిషేధాన్ని జూన్ 10 వరకు పొడగించింది.

## డాక్యుమెంట్ల కేసులో ట్రంప్పై నేరారోపణలు..

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం ఇంతవరకుఈ వార్తలను ధృవీకరించలేదు. వైట్హౌస్ను ఖాళీ చేసే సమయంలో ట్రంప్ పెద్ద మొత్తంలో రహస్య పత్రాలను ఫ్లోరిడాలోనితన ఎస్టేట్కు తరలించారని ఆరోపణలు ఎదుర్కొనారు. ఈ కేసులో తాజాగా అభియోగాలు నమోదు కావడంతో వచ్చే ఏడాది అమెరికా అధ్యక్ష ఎనికల్లో ట్రంప్ పోటీపై అనుమానాలు తలెత్తుతునాయి. కాగా సిట్టింగ్ లేదామాజీ అధ్యక్షుడు ఇలా అభిశంసనలు ఎదుర్కొనడం అమెరికా చరిత్రలోనే తొలిసారి. న్యాయ శాఖ వెంటనే ఈ వార్తలను ధృవీకరించకపోయినా ఆ విభాగానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మాత్రం ఏడు క్రిమినల్ కౌంట్లపై ట్రంప్పై అభియోగాలు నమోదైనట్లు తెలిపారు. ట్రంప్పై నమోదైన ఈ అభియోగాలు రుజువైతే ఆయనకుపలు సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశాలు వునాయి. వచ్చే మంగళవారం కోర్టుకు హాజరు కావాల్సిందిగా తనకుసమన్లు అందాయనిట్రంప్ తెలిపారు. తాను అమాయకుడినని ఒక వీడియోలో ట్రంప్ ప్రకటించారు. తనపై సాగే ఈ దర్యాప్తు కేవలం తనను వేధించడానికి ఉద్దేశించిందేననివిమర్శించారు. ఈ విషయం వెల్లడించిన 20నిముషాల వ్యవధిలోనే ట్రంప్ తన అధ్యక్ష ఎనికల ప్రచారానికి నిధుల సేకరణ ప్రారంభించారు. ఇప్పటికే సినీ నటికి డబ్బులు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొను కేసులో ట్రంప్పై అభియోగాలు నమోదయ్యాయి. అత్యంత రహస్యమైనవిగా వర్గీకరించబడిన పత్రాలను వందలాదిగా ఫ్లోరిడాలోనిట్రంప్ ఎస్టేట్లో దాచి వుంచడంపై నెలల తరబడి దర్యాప్తు సాగింది. వాటినిప్రభుత్వ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చేసిన ప్రయతాలను ట్రంప్ అడ్డుకునారా లేదాఅనే విషయమై కూడా దర్యాప్తు జరిగింది.

## సామ్ ఆల్టమన్తో మోడీ కీలక భేటీ

న్యూఢిల్లీ, జూన్ 9: కృత్రిమ మేధ (ఎఐ) పరిణామం భారతదేశంలో సాంకేతిక సక్రమ ఆవర్తన క్రమాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ప్రధాని మోడీ శుక్రవారం ఓపెన్ ఎఐ సిఇఒ సామ్ ఆల్టమన్తో సమావేశం అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు కృత్రిమ మేధ ఆవిష్కరణలు సాంకేతిక రంగాన్ని బాగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ దశలో ఓపెన్ ఎఐ సంస్థ అత్యంత కీలకమైన చాట్ జిపిటి ప్రక్రియను రూపొందించారు. తమ సంస్థ తరఫున ఇప్పుడు ఆరుదేశాలలో పర్యటిస్తున్న ఆల్ట్మన్ ఇందులో భాగంగా భారతదేశానికి వచ్చారు. ప్రధాని మోడీతో భేటీ కావడం విశేష పరిణామం అయింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వల్ల భారతదేశ సాంకేతిక పరిజ్ఞానంలో ఎటువంటి మార్పులు జరుగుతాయనే విషయంపై ప్రధాని మోడీ ఆసక్తి కనబర్చారు. ఎఐ వల్ల భారతీయ సాంకేతిక పరిజ్ఞానం మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో డిజిటల్ మార్పుల ప్రక్రియ వేగవంతానికి, తద్వారా పౌరుల సాధికారికతకు సరైన మార్గం ఏర్పడే ఎటువంటి విషయం గురించి అయినా భారతదేశం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపిన ప్రధాని మోడీ ఆల్ట్మన్తో చర్చలు ఆలోచనాత్మకంగా ఉన్నాయని ట్వీటు వెలువరించారు. అంతకు ముందు సిఇఒ తమ స్పందనలో ప్రధాని మోడీ తమ సంప్రదింపులు ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. భారత్కు అపార ఐటి పరిజ్ఞానం ఉంది. ప్రత్యేకించి ఇక్కడి యువత సాంకేతిక ప్రతిభ విశేషరీతిలో ఉంది. ఈ క్రమలో ప్రస్తుత నూతన ఆవిష్కరణలు భారతీయ సాంకేతికతను ఇనుమడింపచేయడమే కాకుండా, దీనితో తమ ఆవిష్కరణలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్న ఆల్ట్మన్ భారతీయ సాంకేతికతను తమ సంస్థ విరివిగా వాడుకుంటుందని సూచనప్రాయంగా తెలిపారు.

# పది సంవత్సరాల పసికూన తెలంగాణ

మంచిర్యాల, జూన్ 9 (మనం న్యూస్): రాష్ట్రంలోని వికలాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. తెలంగాణలోని వికలాంగులకు ఆసరా పెన్షన్లు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. పెంచిన పెన్షన్లు వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తాయని కేసీఆర్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభలో కేసీఆర్ మాట్లాడారు. మొత్తం తెలంగాణ సమాజం బాగుండాలి



అని కేసీఆర్ పేర్కొన్నారు. ముసలమ్మలు, ముసలి తాతలు ఆసరా పెనన్లతో బ్రహ్మాండంగా ఉన్నారు. వికలాంగులకు రూ.3,116 పెన్షన్ ఇసున్నాం. ఇవాళ మంచిదినం. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో వికలాంగుల పెన్షన్ కూడా పెంచబోతున్నాం. మరో వెయ్యి రూపాయాలు పెంచుతున్నాం. మంచిర్యాల గడ్డ నుంచి తెలంగాణ ఈశాన్య ప్రాంతం నుంచి ప్రకటించాలని నేను సస్పెన్షన్లో పెట్టాను. వచ్చే నెల నుంచి రూ.4,116 పెన్షన్ అందుతుందని కేసీఆర్ అన్నారు. అందరి సంక్షేమాన్ని, మంచిని చూసుకుంటున్నాం అని కేసీఆర్ తెలిపారు. అలాగే సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వచ్చే దసరా బోనస్ను ఇప్పుడే ప్రకటించారు. వచ్చే దసరాకు సింగరేణి కార్మికులకు రూ.700 కోట్ల బోనస్ ఇస్తామని ప్రకటించారు. సంక్షేమంలో బాగున్నాం. వ్యవసాయంలో బాగున్నాం అని కేసీఆర్ తెలిపారు. సింగరేణి సోదరులు కూడా చాలా మంది ఈ సభలో ఉంటారు. సింగరేణి 134 ఏండ్ల చరిత్ర ఉంది. వాస్తవానికి అది మనకు సొంత ఆస్తి. నిజాం కాలంలో ప్రారంభమైంది. వేలాది మందికి అన్నం పెట్టింది. కాంగ్రెస్ పార్టీ హయాంలో సింగరేణిని సర్వనాశనం చేసింది. కేంద్రం నుంచి అప్పులు తీసుకొచ్చింది. అప్పు తిరిగి చెల్లించక, మన సొంతదైన కంపెనీని.. కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా కింద అమ్మేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ విధంగా సింగరేణిని పూర్తిగా నాశనం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు. 2014 కంటే ముందు కార్మికులకు ఇచ్చే బోనస్ 18 శాతం మాత్రమే అని కేసీఆర్ గుర్తు చేశారు. అంటే కేవలం రూ.50 నుంచి 60 కోట్లు మాత్రమే కార్మికులకు పంచేది. తెలంగాణ వచ్చాక సింగరేణి నడక మారింది. 2014లో సింగరేణి టర్నోవర్ రూ.11 వేల కోట్లు మాత్రమే. ఇవాళ అదే సింగరేణి టర్నోవర్ను రూ.33 వేల కోట్లకు పెంచుకున్నాం. అదే విధంగా సింగరేణి లాభాలు కేవలం రూ.300 నుంచి రూ.400 కోట్లు మాత్రమే ఉండే. ఇవాళ సింగరేణిలో ఈ ఏడాది వచ్చిన లాభాలు రూ.2,184 కోట్లు. వచ్చే దసరాకు సింగరేణి కార్మికులకు పంచబోయే బోనస్ రూ.700 కోట్లు. సింగరేణిలో నూతన నియామకాలు చేసుకుంటున్నాం. 10 సంవత్సరాల కాంగ్రెస్ సామ్రాజంలో 6453 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. తెలంగాణ వచ్చిన తర్వాత డిపెండెంట్ ఉద్యోగాల హక్కును పునరుద్ధరించి 19,463 ఉద్యోగాలను కల్పించాం. 15,256 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాం అని కేసీఆర్ గుర్తు చేశారు. సింగరేణిలో ప్రమాదం జరిగి కార్మికులు చనిపోతే గత ప్రభుత్వాలు రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకునేది అని కేసీఆర్ పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తుంది అని తెలిపారు. వడ్డీ లేకుండా రూ.10 లక్షల రుణం ఇంటి కోసం ఇస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. పసికూన అయిన పది సంవత్సరాల తెలంగాణ.. అద్భుతమైన ప్రగతికి నిదర్శనంగా నిలిచిందని, మిగతా రాష్ట్రాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న తెలంగాణ.. కేంద్రం నుంచి అనేక అవార్డులను అందుకుందని కేసీఆర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ప్రారంభించుకున్న అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని కేసీఆర్ తెలిపారు. మనందరం చేసిన పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం. పరిపాలన సంస్కరణల కోసం నూతన కలెక్టరేట్లను నిర్మించుకున్నాం. సంస్కరణ అనేది నిరంతర పక్రియ. మంచిర్యాల జిల్లా డిమాండ్ ఎప్పట్నుంచో ఉంది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది కాబట్టే మంచిర్యాలను జిల్లాగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజలకు మంచి జరగాలనే కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ను కూడా త్వరలోనే ప్రారంభించుకోబోతున్నాం. వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ టాప్లో ఉందన్నారు. ప్రజలకు వారధిగా ఉద్యోగులు పని చేయడంతో, మంచి ఫలితాలను



సాధించాం. తెలంగాణ ఎన్నో విషయాల్లో నంబర్ వన్గా ఉంది. అనేక రికార్డులను నెలకొల్పాం. కరోనా, నోట్ల రద్దు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. కష్టకాలంలోనూ తెలంగాణ అభివృద్ధిలో ముందుందని గుర్తు చేశారు. కులమతాలకు అతీతంగా అందరి సంక్షేమానికి కృషి చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేస్తున్న అధికారులకు అభినందనలు. కులవృత్తులకు ఆర్థిక సాయం పథకాన్ని, రెండో విడుత గొర్రెల పంపిణీ పథకాన్ని మంచిర్యాల నుంచే ప్రారంభించుకోబోతున్నాం. గొర్రెల పెంపకంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. మానవీయ కోణంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఆరోగ్య శాఖ బ్రహ్మాండమైన పురోగతి సాధించింది. మాతాశిశు మరణాలు తగ్గాయి. కంటి వెలుగు లాంటి పథకం దేశంలో ఎక్కడా లేదు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఢిల్లీ, పంజాబ్లో కూడా ఆ ముఖ్యమంత్రులు కూడా అమలు చేశారని సీఎం కేసీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు పథకాలను ప్రారంభించింది. నూతన పథకాలైన గృహలక్ష్మి, కులవృత్తులకు ఆర్థిక సాయం పథకాలతో పాటు రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని మంచిర్యాల జిల్లా వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. సందర్భంగా గృహలక్ష్మి, బీసీ కులాల్లోని కులవృత్తుల లబ్దిదారులకు కేసీఆర్ ఆర్థిక సాయాన్ని అందించారు. రెండో విడుత గొర్రెల పంపిణీ కింద లబ్దిదారులకు కేసీఆర్ గొర్రెలను పంపిణీ చేశారు. గృహలక్ష్మి, కులవృత్తుల వారు, గొర్రెల లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దుర్గం చెన్నయ్య, జోగు రామన్న, దివాకర్ రావు, రేఖా నాయక్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అవినీతి, అక్రమాలను బద్దలు కొడతాం

హైదరాబాద్, జూన్ 9 (మనం న్యూస్): కర్ణాటక తరహాలో ముందే మేనిఫెస్టో విడుదల చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇప్పటికే యూత్, రైతు, నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించింది. త్వరలో మరిన్ని డిక్లరేషన్స్ ప్రకటించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవం అయిన సెప్టెంబర్ 17వ తేదీన మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించింది.. హైదరాబాద్లో యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో రేవంత్ మాట్లాడుతూ.. త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం మీరంతా కష్టపడాలి. తెలంగాణలో కేసీఆర్ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ను గెలిపించి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పార్టీ, ప్రజల కోసం పోరాడే వారికే భవిష్యత్ ఉంటుందని నాయకుడిగా మారేందుకు యూత్ కాంగ్రెస్ ఓ వేదిక అని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ఛార్జ్ మాణిక్ రావ్ ఠాక్రేనే దీనికి ఉదాహరణ అని చెప్పారు. వన్ నేషన్ వన్ పార్టీ అనేది బీజేపీ రహస్య అజెండా అన్నారు. బీజేపీ కుట్రలను ఛేదించి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాల్సి ఉందన్నారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన అభివృద్ధి, 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్కు రేవంత్ సవాల్ చేసారు. ' 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. అగ్రనాయకులు అందుబాటులో ఉండే అవకాశాన్ని బట్టి బహిరంగ సభలు ఉంటాయి. కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి. దీనికి అవసరమైన కార్యాచరణపై యూత్ కాంగ్రెస్కు దిశా నిర్దేశం చేశామన్నారు. మేనిఫెస్టో ఆలస్యం చేయడం వల్లే గతంలో ఇబ్బంది పడినట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పంటకు మద్దతు ధరతో పాటు బోనస్, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, రైతుబంధు సహాయం పెంపు, చదువుకునే అమ్మాయిలకి ఎలక్ట్రికల్ బైక్స్, నిరుద్యోగ భృతి మొదలగు అంశాలు పొందపరచనున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. గడీల పాలన పునరుద్ధరించేందుకే కేసీఆర్ ధరణి పోర్టల్ను తీసుకొచ్చారని రేవంత్ విమర్శించారు. కొద్ది మంది భూస్వాముల కోసమే ధరణి తీసుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ను కచ్చితంగా రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి, సంగారెడ్డి, మల్కాజిగిరి భూముల్లో అవకతవకలు జరిగాయి. వేల ఎకరాల భూమిని కేసీఆర్.. బినామీలకు కట్టబెట్టారు. ప్రభుత్వ అధికారుల దగ్గర ఉండాల్సిన సమాచారం దళారుల చేతికి వెళ్లిపోయింది. ధరణి రాకముందు రైతుబంధు రాలేదా అని ప్రశ్నించారు. అభయ హస్తం పేరుతో ఐదు ప్రధాన అంశాలతో ప్రజల దగ్గరికి వెళ్తామని రేవంత్ రెడ్డి



పేర్కొన్నారు. పలు పార్టీల నేతలతో అధిష్టానం చర్చలు జరిపిందని, ప్రజలు కోరుకుంటున్న విధంగానే చేరికలు ఉంటాయని, కర్ణాటక ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయన్నారు. సీఎం కేసీఆర్కు తన పేరు తీసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. దమ్ముంటే తన పేరు తీయాలని ముఖ్యమంత్రికి సవాలు విసురుతు న్నానన్నారు. తన భూమి వివరాల కోసం చాలా రోజుల నుంచి రంగారెడ్డి కలెక్టర్ దగ్గరకి తిరుగుతున్నానని రేవంత్ అన్నారు. గడీల పాలన పునరుద్ధరించడానికి సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చుకున్నారని విమర్శించారు. భూస్వాములను తరిమి కొట్టడానికే నక్షల్బరీ ఉద్యమం వచ్చిందని, ధరణిలో పోర్టల్ ప్రభుత్వం చేతిలో లేదని, దళారుల చేతిలోకి పోయిందని అన్నారు. ధరణి లేకపోతే రైతుబంధు రాదనడం బుద్రతక్కువ పనని మండిపడ్డారు. ధరణి మోసాల వల్ల కేసీఆర్ కుటుంబం చర్లపల్లి జైలుకి వెళ్తుందన్నారు. చర్లపల్లి జైలులో కేసీఆర్ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తామన్నారు.బావ బామ్మర్ధులు కేటీఆర్, హరీష్ రావు వస్తే బహిరంగంగా చర్చిద్దామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలోనైనా చర్చకు సిద్దంగా ఉన్నామన్నారు. రెండు వేల రూపాయలకు రెండు ఫుట్ బాటిల్స్ కూడా రావడం లేదన్నారు. తండ్రి కొడుకులు నిప్పుతొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబంలా ప్రజలను దోచుకోమని స్పష్టం చేశారు. సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపంపై ఒక్కొక్కరికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష వేయిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్నుఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్, నేతలు దీనిని సవాల్గా తీసుకోవాలిన రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం మీరంతా కష్టపడాలి. పోరాడే వారికే భవిష్యత్ ఉంటుంది. రాజకీయ భవిష్యత్కు యూత్ కాంగ్రెస్ ఒక మంచి వేదిక. నాయకుడిగా మారడానికి యూత్ కాంగ్రెస్ ఒక వేదిక. 1200 మంది విద్యార్థి, యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ ఏర్పడింది. డబుల్ ఇంజన్ అంటే ఆదానీ, ప్రధాని. దేశాన్ని దోచుకోవడమే ఈ డబుల్ ఇంజన్ పనని, బీజేపీ కుట్రలను ఛేదించి దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని రేవంత్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్లోకే పొంగులేటి

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగాలు ఓపికగా విన్న పొంగులేటి చివరకు మాట్లాడారు. తనను గెలిచేసిన వాళ్లు, చిన్న చూపు చూసిన వాళ్లు, వ్యక్తిగతంగా మాటల దాడి చేసిన వాళ్లు ఎంతో మంది ఉన్నారని, వారి విమర్శలను చిరునవ్వుతో స్వీకరించానని తెలిపారు. ప్రజాభీష్టం మేరకే తన నిర్ణయం ఉంటుందని అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. కార్యకర్తలను ఉత్సాహ పరిచేలా పొంగులేటి ప్రసంగం సాగింది. తనను అర్థం చేసుకుని తన వెంట నడిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో పొంగులేటి మాట్లాడారు. తాను ఏ పార్టీలో చేరేది హైదరాబాద్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా వెల్లడిస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్కు వడ్డీతో సహా తిరిగిచ్చే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. తాను ఓ పార్టీలో చేరుతానని ఊహించిన బీఆర్ఎస్ స్థానిక నేతలు ముందు పార్టీలు, పండుగ చేసుకున్నారని, మారిన తన వ్యూహంతో వారికి ఇప్పుడు నిద్ర పట్టడం లేదన్నారు. ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్ని పాతరేస్తామన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రధాన అనుచరులు హాజరైయ్యారు. తర్వాత తన నివాసంలో వివిధ నియోజకవర్గాల ముఖ్య నేతలతో సమావేశమైన పొంగులేటి హైద్రాబాద్ వెళ్లి పోయారు.

## గాడ్సే, ఆప్టే పుత్రులు ఎవరో?..

మహారాష్ట్ర, జూన్ 9: ఔరంగాబాద్ వివాదాస్పద వాట్సప్ స్టేటస్లో వివాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఫడ్నవీస్ చేసిన వ్యాఖ్యలపై ఏఐఎమ్ఐఎమ్ నాయకుడు అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. ఔరం గజేబు కుమారులు నగరంలో ప్రత్యక్షమయ్యారనే ఫడ్నవీస్ వ్యాఖ్యలకు అసదుద్దీన్.. గాడ్సే, ఆప్టే పుత్రులు ఎవరో తెలుసుకోవాలని? అన్నారు. కొల్హాపూర్లో కొందరు యువకులు ఔరంగజేబు, టిప్పు సుల్తాన్లను కీర్తిస్తూ వాట్సప్ స్టేటస్లను పెట్టడం వివాదాస్పదమైంది. తీవ్ర స్థాయిలో ఘర్షణలు కూడా జరిగాయి. అయితే.. ఈ వివాదంపై ఫడ్నవీస్.. నగరంలో కొందరు ఔరంగాజేబు కుమారులు ప్రత్య క్షమయ్యారని, వారెవరో తొందరగా గుర్తిస్తామన్నారు. వారు ఎవరి మనుషులో? ఎవరు పంపించారో కనుక్కుంటామని వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ.. ఫడ్నవీస్ వ్యా ఖ్యలపై మండిపడ్డారు. 'నాథూరాం గాడ్సే, వామన్ శివరామ్ ఆప్టే కుమారులెవరో తెలుసుకోవాలి. మీకు అన్నీ తెలుసని నేను అను కుంటున్నాను. ఆ విషయంలో మీరు నిపుణులని తెలుసు?' అని అన్నారు. అయితే.. బుధవారం ఈ వివాదంపై జరిగిన ఘర్షణల కారణంగా స్థానికంగా కర్ఫ్యూ విధించారు. అందోళనకారులపై పోలీ సులు లాఠీ ఛార్జ్ కూడా చేశారు. ప్రజలు సంయమనం పాటించా లని సీఎం ఏక్నాథ్ షిండే చెప్పారు.

## బట్టబయలైన బిజెపి బూటకాల ఫ్యాక్టరీ !

న్యూఢిల్లీ, జూన్ 9: బ్రిటీష్ వారి నుండి భారత దేశ తొలి ప్రధాని జవ హర్ లాల్ నెహ్రూకు అధికారాన్ని బదిలీ చేయడానికి గుర్తుగా ఆనాడు రాజదండాన్ని అందచేశారంటూ బిజెపి చెప్పిన కట్టుకథలోని డొల్లతనం బయటపడిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ, బిజెపిని బూటకాల ఫ్యాక్టరీగా అభివర్ణించారు. హిందూ దినపత్రిక లో ప్రచురితమైన తిరువవదూతరై అదీనామ్ ప్రధాన పూజారి ఇచ్చిన ఇంటర్వ్యూను రమేష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాజదండాన్ని భారత్ చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్బాటన్కు ఇచ్చినట్లు ఆయన నెహ్రూకు అందచేసినట్లు ఎక్కడా స్పష్టమైన సాక్ష్యాధారాలు లేవని తెలిపారు. ప్రధాన పూజారి స్వామింగళ్ స్వయంగా హిందూకు ఈ విషయం చెప్పారని దీంతో బిజెపి అల్లిన కట్టుకథ బహిర్గతమైందని జైరాం రమేష్ విమర్శించారు. 1947 ఆగస్టు 14వ తేదీ రాత్రి అధికార బదిలీ సమయంలో మౌంట్బాటన్ లేరు, రాజాజీ లేరు, అయితే ఈ రాజదండాని నెహ్రూకు ఆయన నివాసంలో 14వ తేది రాత్రి రాత్రి 10గంటల సమయంలో బహుమతిగా ఇచ్చిన విషయం మాత్రం వాస్తవమేనని ఆయన ట్విట్టర్లో తెలిపారు. ఈ మేరకు 1947 ఆగస్టు 19నాటి హిందూ ఎడిషన్ 10వ పేజిని ఆయన ప్రస్తావించారు.

## డ్యామ్ను పేల్చేయడంతో నీట మునిగిన ఉక్రెయిన్

కీవ్, జూన్ 9: ఉక్రెయిన్పై రష్యా మరోసారి బాంబులతో విరుచుకుపడింది. రష్యా సైన్యం ఉక్రెయిన్లోని కఖోవ్కా డ్యామ్ను పేల్చేయడంతో ఆ డ్యామ్ కింద ఉన్న నగరం నీట మునిగింది. ఇప్పుడు ఆ నగరమే లక్ష్యంగా రష్యా సేనలు బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. దాంతో ఇప్పటికే జనాలు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయిన ఆ నగరం పూర్తిగా ధ్వంసమైపోతున్నది. డ్యామ్ను పేల్చిన వెంటనే వరదనీరు నగరంలో ప్రవేశించింది. దాంతో ఆ నగర ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. వెంటనే అప్రమత్తమైన ఉక్రెయిన్ సైన్యం కూడా జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తలరించింది. అయినా 14 మంది వరదల్లో కొట్టుకుపోయారు. వేల మంది ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. డ్యామ్లో నీరంతా పోవడంతో లక్షల మందికి తాగునీటి కటకట ఏర్పడింది. రష్యా సేనలు కఖోవ్కా డ్యామ్ను మాత్రమేగాక ఆ డ్యామ్ కింద ఉన్న జలవిద్యుత్ డ్యామ్ను కూడా పేల్చేశాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ ఆరోపించారు. అంతేగాక రష్యా బలగాలు తమ అధీనంలో ఉన్న ఉక్రెయిన్ను చెందిన న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాలపై కూడా దాడులను కొనసాగిస్తున్నాయని ఆయన చెప్పారు.

## కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగం

నిజామాబాద్, జూన్ 9 (మనం న్యూస్): తెలంగాణ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అధికారుల కష్టం, ప్రజా ప్రతినిధుల ఆలోచన వల్లే రాష్ట్రం సంక్షేమ రంగంలో నెంబర్ వన్గా నిలిచింది అని చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా నడిపల్లిలో జరిగిన సంక్షేమ సంబరాల్లో కవిత పాల్గొని మాట్లాడారు. బీజేపీకి సంస్కారం, సంక్షేమం రెండూ తెలియవని విమర్శించారు. ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 10 వేల మంది ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్నామని, ఎంతో మంది కిడ్నీ పేషంట్ల కోసం జిల్లాలో 33 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని, అది సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని అన్నారు. జిల్లాలో 96 వేల మంది బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ అంటే మా వాడు అని రైతులు గర్వంగా చెప్పుకుంటున్నరని, విత్తు నాటే దగ్గర నుండి పంట చేతికి వచ్చేవరకు రైతులకు అండగా ఉంటున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. జిల్లాలో 2 లక్షల 60 వేల మందికి రైతు బందు ఇస్తున్నామని, ఇప్పటివరకు రూ.2385 కోట్లను రైతు బంధు ద్వారా అందించామని కవిత వివరించారు. బీగాల గణెశిశ్, బాజిరుడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రవన్న యువసేన ఆధ్వర్యంలో ఘనంగా రవీందర్ పుట్టినరోజు వేడుకలు

నాంపల్లి, జూన్ 9 (మనం న్యూస్) : నాంపల్లి మండల ప్రభుత్వ ఆసుపత్రికి కమర్షియల్ వాటర్ ఫిల్టర్ ను నాంపల్లి మండల ఎంపీపీ ఏడు దోడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించిన రవన్న యువ సేన .నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రవన్న అభిమానులు, అనుచరులు నాయకులు,టాపాసులు కాల్చి కేక్ కట్ చేసి రవన్న కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కుందారపు రమేష్, బల్గూరి విష్ణు, సపవత్ సర్దార్, జల్లెల సైదులు, మండల యువజన నాయకులు బత్తుల విజయ్, మండల మైనారిటీ నాయకులు ఎండి సలీం బిఆర్ఎస్ నాయకులు మానుపాటి యాదయ్య ,పోతగోని మురళి, వీరమల్ల రవి, ఎరుకల నాగయ్య ,జక్కుల రాజు, గౌరు కిరణ్ ,వట్టికోటి నరేష్, సంగెం గణేష్, మల్లికార్జున్, దశరథ ,మారగోని యాదయ్య ,గుండు రఘుపతి, సురిగి నరసింహ ,ఏడుదొడ్ల దశరథ రెడ్డి, ఏదుల యాదగిరి, కొమ్ము రామస్వామి, ఎండి జమీల్ ,వెంకటయ్య, జక్కుల చంద్రయ్య, జక్కుల సత్యనారాయణ, నారోజు రామాచారి బోమ్ము వెంకటయ్య, జక్కుల జగత్, ఎరుకలి సత్తయ్య, కొత్తగోల్ల రాములు, కొత్తగొల్ల బన్నీ, ఎరుకల యాదయ్య, జక్కుల రామచంద్రం ప్రజలు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు
- 51 పరీక్షా కేంద్రాలలో పరీక్ష రాయనున్న 16095 వేల మంది అభ్యర్థులు



నల్గొండ, జూన్ 9 (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా యస్.పి అపూర్వ రావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మొత్తం జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలలో 16095 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వీరికి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తుగా ఒక అడిషనల్ యస్.పి, ముగ్గురు డియస్పిలు, 25 మంది సిఐలు, 45 యస్.ఐ లు,170 మంది కానిస్టేబుల్‌లు బందోబస్తు నిర్వహించనున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇచ్చిన నియమాలు, సూచనలు పాటిస్తూ పరీక్షకు సిద్ధం కావాలని కోరారు.పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు,సెల్ ఫోన్లు, వాచ్లు,క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని అన్నారు. పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగు తుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు డిఎస్పీలు నరసింహ రెడ్డి, నాగేశ్వర రావు, వెంకటగిరి, రమేష్, సిఐలు, యస్ఐలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది



జాజిరెడ్డిగూడెం, జూన్ 9 (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ఈద అన్వేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. వారి కుటుంబానికి రూ. 15వేలు ఆర్ధిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎప్పుడు అండగా ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగా నంద చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, ఎల్సోజు నరేష్, తిరుమల ప్రగాడ కిషన్‌రావు, దాసరి సోమయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శీగ నసీర్‌గౌడ్, నర్సింగ కృష్ణమూర్తి, బైరబోయిన మహారాజ్, కమటం రాజు, మద్దెల రవి, వెంకన్న, శేఖర్, కుమార్, అశోక్, వినయ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల మధ్య తోపులాట



పెన్ పహడ్, జూన్ 9 మనం న్యూస్ : మండల పరిధిలోని అనం తారం, పెన్ పహడ్, పోట్లపహడ్ గ్రామాలకు సంబంధించిన మొదటి, రెండో లిఫ్ట్ తాత్కాలిక చైర్మన్‌గా మలిగి జనార్థన్‌రెడ్డి వ్యవహరిస్తు న్నారు. ఈ నేపథ్యంలో 4 నెలల క్రితం చైర్మన్‌గా ఉన్న చీటేపు నారాయ ణరెడ్డి సమ యంలో లిఫ్టకు సంబంధించిన రైస్ మిల్లును వేలం పాటలో దక్కించు కున్నారు. అయితే వేలం పాట రైతుల సమక్షంలో కాకుండా రహస్యంగా నిర్వహించారని కొందరు వ్యక్తులు ఆరోపించారు. దీంతో మరోకసారి వేలం పాట రైతుల సమక్షంల నిర్వహించాలని, చైర్మన్‌గా జనార్థన్‌రెడ్డి తొలగించి నూతన చైర్మన్ ఎన్నిక చేపట్టాలని, శుక్రవారం ఆరోపించే వ్యక్తులకు, మరో వర్గానికి మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఇరు వర్గాలను అధుపులోకి తీసుకున్నారు. వివాదంలో ఉన్న రైస్ మిల్లుకు తాళాలు వేసి, అనంతరం రైతులంతా కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడ లిఫ్ట్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని కొందరు రైతులు కోరారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల

# ఫలాలు కేసీఆర్‌తోనే సాధ్యం

- గత ప్రభుత్వంలో బిందెడు నీళ్ల కోసం ఆడబిడ్డ కిలోమీటర్ల దూరం నడిచేది
- మన ప్రభుత్వంలో మిషన్ భగీరథతో నీళ్ల కష్టాలు తీరాయ్
- తెలంగాణలోనే రైతులకు ఉచిత కరెంట్
- మోడీ, అమిత్ షా గుజరాత్ లో ఉచిత కరెంటు ఎందుకు ఇస్తాలేవ్
- సంక్షేమ దినోత్సవ వేడుకల్లో కూసుకుంట్ల వ్యాఖ్యలు



మునుగోడు, జూన్ 9 (మనం న్యూస్): తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్యాంధ్రలో ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలు లేవని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు మొదలు పెట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో బిందెడు నీళ్ల కోసం ఆడబిడ్డ కిలోమీటర్ల దూరం నడిచి ఇబ్బందులు పడేది అన్నారు. నేడు మన తెలంగాణలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేసి ఆడబిడ్డ కష్టాలను తీర్చిన ఘనత మన కేసీఆర్ అని అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో పెన్షన్ 600 రూపాయలు మాత్రమే ఉందని మన తెలంగాణ రాష్ట్రములో 2016 రూపాయలు ఇస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చే ఏకైక ప్రభుత్వం మనది. మోడీ, అమిత్ షా గుజరాత్‌లో రైతులకు ఎందుకు ఉచిత కరెంటు ఇస్తాలేవని ప్రశ్నించారు. గుంట భూమి ఉన్న రైతు చనిపోతే కూడా రైతు బీమా ద్వారా వారికి 5 లక్షల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ఒక్కటేనన్నారు. కల్యాణ లక్ష్మి, శాది ముబారక్ పథకం ద్వారా పేదింటి ఆడపిల్లలకు పెళ్లి ఖర్చులకు సొంత అన్న లాగా కేసిఆర్ నిలబడి 10116/- రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ ఫండ్ అంటే ఏమిటో ప్రజలకు తెలవదని నేడు మన తెలంగాణ రాష్ట్రంలోనీ మునుగోడు నియోజకవర్గంలో 4 వేల మందికి సీఎంఆర్ ఫండ్ చెక్కులు అందజేశామన్నారు. అనంతరం ఎస్సీ, బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. 250 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో మహిళలకు ఒక చీరను కానుకగా అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు. మునుగోడు ఎంపీడీవో మేకల విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, చండూర్ ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్, మునుగోడు తాసిల్దార్ నేలపట్ల నరేష్, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి, నాంపల్లి ఎంపీపీ ఏడ దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, చండూర్ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, నారాయణపురం పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, డిపిఎం అరుణ్ కుమార్, ఎంపీఓ కుంభం సుమలత రెడ్డి, సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు వంటపాక వెంకటమ్మ,బొల్గురి నర్సింహ, నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పండించిన పంటకు మద్దతు ధర పెంచడంపై బీజేపీ నాయకుల హర్షం



జాజిరెడ్డిగూడెం,జూన్ 9(మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం రైతులకు పండించిన పంటకు మద్దతు ధర పెంచడంపై బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబాలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతులకు ఫసల్ బీమా యోజన ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిసుదని కిసాన్ సొమ్మ నిధి పథకం ద్వారా ప్రతి చిన్న సన్నకారు రైతుకు సంవత్సరానికి రూ. 6000/- అందజేస్తున్నారన్నారు. లక్ష కోట్ల రూపాయాలతో సబ్సిడీపై ఎరువులు అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద కనుగోలు చేసిన వడ్లడబ్బులువెంటనే రైతుల ఖాతాలో వేయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి, దేశాని నర్సయ్య, కూర శంకర్, యువ మోర్చ మండల అధ్యక్షుడు మహేందర్, హనుమంతు, సాయిబాబా, నాగు వెంకన్న, వేల్పుల నరేష్, కడియం పవన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష జన నినాదమే ప్రజాగర్జన

- సబ్బండ వర్గాల సమీకరణే లక్ష్యం
- సచ్చిలతతో కూడిన సిపిఐ ప్రజాపోరాటం
- జోరుగా ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ
- మీడియా సమావేశంలో కూనంనేని



ఖమ్మం, జూన్ 9 (మనం బ్యూరో) : లక్ష మంది జన నినాదమే ఈ నెల 11న కొత్తగూడెంలో జరగనున్న ప్రజాగర్జన బహిరంగ సభ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ బహిరంగ సభకు సబ్బండ వర్గాల సమీకరణే లక్ష్యంగా నెల రోజులుగా సిపిఐ శ్రేణులు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు రావడంతో సిపిఐ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి బహిరంగ సభలో దిశా నిర్దేశం చేయనున్నామని ఆయన తెలిపారు. ప్రజాపోరాటాలు, పార్టీ విస్తృతితో పాటు ఎన్నికలు కూడా పార్టీ కార్యక్రమంలో ఒక భాగమని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల బిజెపి పాలనపై నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల గ్రామాల్లో ప్రచారం చేయడంతో పాటు లక్ష మంది కార్యకర్తలను ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేశామని, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోటి మందికి సందేశాన్ని అందించామన్నారు. దేశ్‌కో బచావో - బిజెపికో హటావో నినాదంతో పార్టీ విస్తృత కార్యక్రమం తీసుకోవడం ద్వారా ఆర్ఎస్ఎస్, బిజెపి మత భావజాలాన్ని నిలువరించగలిగామన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపికి గడ్డుకాలం ప్రారంభమైందని రామాలయం ఉన్న అయోధ్య మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ ఆరు స్థానాల్లో విజయం సాధించిందని రామాలయం ఉన్న ప్రాంతంలో కూడా సిపిఐ అభ్యర్థి కౌన్సిలర్గా గెలుపొందారని సాంబశివరావు తెలిపారు. బిజెపి తొమ్మిదిన్నర ఏళ్లలో జాతీయ సంస్థలను విక్రయించడం, మత ప్రచారాన్ని చేయడం. ప్రైవేటీకరణను వేగవంతం చేయడం తప్ప సాధించింది ఏమి లేదన్నారు. బ్యాంకులు, రైల్వేలు, ఎల్బిసి సహా ప్రధాన సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ ఆధీనత స్థానే కాంట్రాక్టీకరణ పెరిగి పోయిందని బిజెపి ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతుంటే రాష్ట్రంలో కాంట్రాక్టీకరణ జరుగుతుం దన్నారు. ప్రజల పక్షాన సిపిఐ సచ్చిలతతో కూడిన ప్రజాపోరాటాలను నిర్వహి స్తుందని పార్టీ విస్తృతి కోసం విశేష కృషి జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తామన్నారు. డబ్బు రాజకీయాలకు కాలం చెల్లేరోజు రాక తప్పదని అన్ని రంగాలు అవినీతిమ యమై దిగజారుడు తనం పెరుగుతుందని దీనిని నిలువరించక తప్పదన్నారు. దామాషా ప్రతిపాదికన ఎన్నికలు నిర్వహించాలని కూనంనేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కానీ అర్హులైన రైతుల స్వాధీనంలో ఉన్న భూమి ప్రకారం 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని కూనంనేని డిమాండ్ చేశారు. పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న శ్రమ దోపిడీని నిలువరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని, సొంత స్థలాలు లేని వారికి నివాస స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉండటానికి ఇల్లు, చదువు, వైద్యం, పింఛన్ సౌకర్యం లక్ష్యాలుగా సిపిఐ పని చేస్తుందని కూనంనేని స్పష్టం చేశారు. కౌలు రైతులకు న్యాయం చేయాలని, భద్రత 1/3కల్పించాలని ఆయన కోరారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆది నుంచి పార్టీకి దన్నుగా నిలిచిందని అందుకే కొత్తగూడెంలో ప్రజాగర్జన సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవినీతిమయమైన పాలక పార్టీల వల్ల ప్రజలు విసిగిపోయారని కమ్యూనిస్టుల వైపు చూడక తప్పని రోజులు వస్తున్నాయని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో 10 స్థానాల్లో ఎనిమిది స్థానాల్లో గెలుపుకు సిపిఐ కారణమని కమ్యూనిస్టులను తక్కువగా చూపాలనుకునే వారుకు విమర్శలు చేస్తున్నారని ఆయన తెలిపారు, సిపిఐ ప్రజా పోరాటానికి సంపూర్ణ మద్దతు నివ్వాలని సాంబశివరావు కోరారు. సింగరేణి, రైతులు, ఉద్యోగ, కార్మిక వర్గాలు, దళితులు, గిరిజనుల సమీకరణ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయ నాయకులు నారాయణ, అజీజ్ పాషా, చాడ వెంకట రెడ్డి, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని కూనంనేని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాలో ఉసిరికాయలపల్లి యువకులు అరెస్ట్



కారేపల్లి రూరల్, జూన్ 9 (మనం న్యూస్) : మత్తు పదార్థాలైన గంజాయి అక్రమ రవాణాలో సింగరేణి మండలంకు చెందిన ఇరువురు వ్యక్తులు అరెస్టు అయ్యారు.వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన సురేష్, మారుతి వెంకటేష్‌లు భద్రాచలంలో అనుమానాస్పదంగా కనిపించడంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేయగా ఏడు కిలోల ఎండు గంజాయి కలిగి ఉండడంతో వెంటనే అదుపులోకి తీసుకొని స్థానిక భద్రాచలం పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వీరి నుండి 7.80 కిలోల ఎండు గంజాయి, రవాణాకు ఉపయోగించిన కెటిఎమ్ స్పోరట్స్ బైక్ను స్వాధీనం చేసుకున్నారు.

## మన ఊరు మనబడి తరువాత పాఠశాలలు సమూల మార్పులు




నడిగూడెం, జూన్ 9(మనం న్యూస్) : మన ఊరు మనబడి తరువాత పాఠశాలలు సమూల మార్పులు వచ్చాయని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శుక్రవారం చాకిరాల గ్రామంలోని బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్కార్ బడుల్లో కార్పోరేట్ స్థాయి విద్య అందు తుందని మన ఊరు-మన బడితో పాఠశాలల రూపురేఖలు మారాయని అన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో విద్యాభోధన వసతులు కల్పించేందుకు మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ బడి బాట కార్యక్రమం 3వ తేది నుండి 9వ తేది వరకు స్పెషల్ డ్రైవ్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అందరూ కూడా బాగా కృషి చేసి విద్యార్థుల సంఖ్యను పెంచుతు న్నార న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాతాకుల వీరస్వామి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్,సీఆర్పి నందిగామ రామారావు, అంగన్‌వాడీ టీచర్లు మౌనిక, గ్రామస్తులు మిట్టగ డుపుల మోసే, సురేష్ తదితరుల పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలం



జాజిరెడ్డిగూడెం, జూన్ 9(మనం న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు రుణ మాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమితో పాటు మరికొన్ని హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీసెల్ ఛైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో రాజీవ్ గాంధీ యూత్ అన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్ లాంఛింగ్ బ్రోచర్ విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అంసెబ్లీ నియోజకవర్గానికి మొదటి మూడు బహుమతులు ఉంటాయని ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్‌లెట్, స్మార్ట్ వాచ్ ఇయర్ ప్యాడ్స్ హార్డ్ డ్రైవ్, పవర్ బ్యాంకులు బహుమతులు ప్రతి నియోజ కవర్గం లోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటీ జూన్ 18న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్ ఉంటుందన్నారు. ఈకార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల అద్యక్షుడు మోరపాక సత్యం, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు యేల్సోజు నరేష్, దాసరి సోమయ్య, యూత్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్ బహుకరణ



భద్రాచలం, జూన్ 9( మనం న్యూస్) : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో శుక్రవారం నాడు సాయంత్రం ప్రేరణ స్వచ్ఛంద సంస్థ (భద్రాచలం వైద్యుల కుటుంబ సభ్యులు) తరపున 200 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ కూలర్‌ను విద్యార్థుల సౌకర్యార్థం బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డి భద్రయ్య, వైద్యులు డాక్టర్ జయ భారతి ,కమల రాజశేఖర్,ప్రేరణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఎస్టీవో సుభద్ర ,వికాస తరంగిణి సభ్యులు వెంకటాచారి ,కళాశాల అధ్యాపకులు వీరన్న ,కామేశ్వర రావు ,సమీరా ఇతర అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోషం

- కేసీఆర్‌ను దేశం కోరుకుంటుంది
- కేసీఆర్ సంక్షేమ పథకం లేని ఇల్లు లేదు
- అన్ని వర్గాల ప్రజలకు అండ కేసీఆర్ సర్కారు
- నేడు 95 మంది లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి, షాదీ ముబారక్ పంపిణీ
- యాదవులు గొర్రెల పంపిణీ
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





వరంగల్, జూన్ 9, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా శుక్రవారం జరిగిన తెలంగాణ సంక్షేమ దినోత్సవ కార్యక్రమం వరంగల్ గవిచర్ల రొడ్డు లోని జిఎం గార్డెన్స్ లో అట్టహాసంగా సాగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి చావు వరకు వెలికి తెలంగాణ తెచ్చారు కేసీఆర్, యావత్తు తెలంగాను కేసీఆర్ ఒక్కతాటిపై తీసుకొచ్చి సకల జనులు సమ్మె లో అన్నిరంగాల ప్రజలు పాల్గొని తెలంగాణను సాదించుకున్నాం, 67 ఏండ్లు కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు పాలించారు కానీ ఆనాడు కేసీఆర్ ఇస్తున్న 2016 పెన్షన్ లేదు, గొర్రెల పంపిణీ, కళ్యాణాలక్ష్మి, షాధిముబారక్ లాంటి మరెన్నో పథకాలు నాటి పాలకులకు ప్రజలకు అందించడం చేతకాలేదు కనీసం ఆలోచన కూడా రాలేదు తెలంగాణ సర్కారు కేసీఆర్ అన్ని వర్గాలకు వారికి అండగా ఉంటున్నారు, చేతి వత్తులు చెనుకొనే 16 కులాల వారికి లక్ష రూపాయలు అందించబోతుంది సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను గొప్పగా ఆదుకుంటున్నాం, నియోజకవర్గంలో 2 వేల ఇండ్లు నిర్మించాం అతి త్వరలో అర్హులైన పేదలకు అందిస్తాం గహాలక్ష్మి, చేనేత, ఒంటరి మహిళ, రైతన్నలకు రైతు బంధు లాంటి ఎన్నో అభివద్ధి సంక్షేమ పథకాలను కేసీఆర్ పేద ప్రజలను అందిస్తున్న ఏకైక సర్కారు మన తెలంగాణ సర్కారు. కేసీఆర్ సంక్షేమ పథకం లేని ఇల్లు లేదు, నేడు ఈ వేదికపై 95 మంది లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి, షాధిముబారక్ చెక్కులు అందిస్తున్నాం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు అభివద్ధి లబ్ధిదారులు అందరూ ప్రజలు వివరించాలి, పేద బిడ్డల పెళ్లిళ్లకు నా శక్తి మేర ఎంతో కొంత సహాయం చేస్తున్న కానీ లక్ష రూపాయలు అందిస్తున్న మనసు గళ్ళ ముఖ్యమంత్రి మన కేసీఆర్. కేసీఆర్ నాయకత్వాన్ని, కేసీఆర్ చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను దేశం కోరుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అభివద్ధి సంక్షేమ పనులు ఇతర రాష్ట్రాలు కోరుకుంటున్నాయి అంటే మన రాష్ట్రం కేసీఆర్ నాయకత్వన ఎంత గొప్పగా ముందుకుపోతుందో అర్థం చేసుకోవచ్చు. మన రాష్ట్ర రైతుల గోస తీర్చి అన్నపూర్ణగా మార్చిన కేసీఆర్ వెంట నడవాలని ఇతర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి సంక్షేమం 67 సంవత్సరాలు పాలించిన నాయకులకు ఎందుకు చేతకాలేదు ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేదు అట్లాంటోళ్లు మనకు ఎందుకు ? నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కు అన్యాయం జరిగింది నిధులు నియమాకాలు అన్ని ఆంధ్రల్లో దోచుకొని పోయిండ్లు, అందుకే ప్రత్యేక రాష్ట్రం కోరుకుని సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ చేసుకున్నాం, పెదలను గొప్పగా ఎదిగే విదంగా చేసి ఓరుగల్లు ప్రజలు శభాష్ అనేలా చేస్తాం నియోజకవర్గంలో 39 వేల మందికి పెన్షన్ అందిస్తున్నాం, 3800 కోట్లతో నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివద్ధి చేస్తున్నాం, హాస్పిటల్, బస్ స్టేషన్, కలెక్టరేట్ తెచ్చుకున్నాం వాడవడన సిసి రోడ్లు ఎసినం గొప్పగా నియోజకవర్గాన్ని తీర్చిద్దుతున్నాం 20 వ తేదీలోపు కుల వత్తులకు అందిస్తున్న ప్రోత్సా హకం కోసం అందరూ అప్లై చేసుకోవాలని, ఆర్థికంగా ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వం తెలంగాణ సర్కారు నాడు తెలంగాణ ఎట్లా ఉంది నేడు ఎట్లా ఉంది అనేది మనమందరం బేరీజు వేసుకోవాలి చర్చ జరపాలి 90 శాతం నిరుపేదలకు ఉన్న తూర్పు నియోజకవర్గాన్ని గొప్పగా అభివద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నాం రానున్న రోజుల్లో రింగ్ రోడ్డు చుట్టూ ఐటి కంపెనీలు ఏర్పాటు చేస్తాం సంక్షేమంతో లక్షలాది కుటుంబాలు తెలంగాణలో బాగుపడ్డాయి చాలా సంతోషంగా ఉంది ఇంత గొప్పగా అభివద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ ని కాపాడుకుందామన్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన 95 మంది లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి షాధిముబారక్ చెక్కులు, 82 మంది మైనారిటీ లోన్స్, 70 మందికి సిఎం సహాయనిది, 24 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీఎం మసూద్, స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, ఆర్డీఓ మహేందర్, నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, ఆర్పీలు అంగన్వాడీలు, ప్రభుత్వ మద్దతు దారులు, సంక్షేమ లబ్ధిదారులు హాజరయ్యారు.



## శ్రీ కాళేశ్వరం దేవస్థానంలో టెండర్ల నిర్వహణ



కాళేశ్వరం, జూన్ 9, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ దేవాలయంలో శుక్రవారం నాడు చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఈఓ మహేష్ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. భక్తుల సెల్ ఫోన్ భద్రపరుచుట టెండర్ ను జిట్టబోయిన సాయికుమార్ రూ 2,01,000 (రెండు లక్షల ఒక్కవేయి) టెండర్ దక్కించుకున్నారు. వాహన పార్కింగ్ టెండర్ అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల పాలక మండలి, టెండర్ దారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మలహార్ రావు వర్ధంతి

- మారుమూల మండల అభివద్ధికి అహర్నిశలు కషి చేసిన మహనీయుడు మలహార్ రావు
- పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



మల్హార్, జూన్ 9, మనం న్యూస్: ఒకప్పుడు మండలం ఎలాంటి అభివద్ధికి నోచుకోక, సరైన రహదారులు, కరెంటు సౌకర్యం సైతం లేని అప్పటి కాలంలో నిరంతరం బడుగు, బలహీన వర్గాల జీవితాలను బాగు చేయాలనే సత్సంకల్పంతో స్వర్గీయ బెల్లంకొండ మలహార్ రావు చేసిన కషి నేటికీ మన కళ్ళ ముందు కదలాడుతుందని పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్, మంతిని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీల ఇంచార్జి పుట్ట మధు అన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ జెడ్పిటిసి, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్వర్గీయ బెల్లంకొండ మలహార్ రావు 33 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని కొయ్యూరు గ్రామ ప్రధాన రహదారిపై నెలకొల్పిన బెల్లంకొండ మలహార్ రావు విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేవర్నేని రాజేశ్వరరావు, బోయిని రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు, సుంకు రాము, మహా ముత్తారం మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, మహా ముత్తారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వచర్ల రాజు, సర్పంచులు సిద్ధి లింగమూర్తి, అజ్మీర ప్రమీల రాజు నాయక్, ఇనుగంటి విజయ నాగేశ్వరరావు, అక్కల రాజేశ్వరి కత్తరశాల, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి. అయుబ్ ఖాన్, ఎండి. తాజుద్దీన్, మండల నాయకులు వాల యాదగిరి రావు, అక్కినవేన సుమన్, మేచినేని మలహార్ రావు, వారణాసి హరిప్రసాద్, బూడిద సది, బాద్రపు సమ్మయ్య, వేల్పుల లచ్చయ్య, వేల్పుల శేఖర్, నార రమేష్, గుంటి రమేష్, కుంభం బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేసి ఉత్సవాలు జరుపుకోండి



తిరుమలగిరి, జూన్ 9 మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ఉత్సవాలను జరుపుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరు సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... స్థానిక శాసనసభ్యుడు గాదరికిషోర్ ఇక్కడి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేసి నియోజకవర్గంలో దశాబ్ధి ఉత్సవాలు జరుపు కోవాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశా లలను ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోగా, బస్ డిపో ఏమైందని ప్రశ్నించారు. అదేవిధంగా పేదలకు డబుల్ బెడ్ రూం, దళితులకు 3 ఎకరాల భూమి, రైతులకు రుణమాఫి చేశారని ఎద్దేవా చేశారు. తిరుమలగిరిలో జరిగిన అభివృద్ధిపై చర్చకు పిలిస్తే తాను ఎప్పుడైన సిద్దమేనని సవాలు విసిరారు. ఈ మండలంలో దళితబంధు సొమ్మును లూటి చేశారని, దానికి కారణమైన నాయకులు, అధికారులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే వారిపై దాడి చేయడం హేయమైన చర్యని, ఇదేమని అడిగి తే కోడు కులంటు ఎమ్మెల్యే అనటం ఆహంకారానికి నిదర్శన మని, మాదిగలకు వెంటనే గాదరి క్షమాపణ చెప్పాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తిరుమలగిరిలో ప్రజలకు పన్నుల బారమే తప్ప ఒరిగిందేమి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానికులు, స్థానికేతరుల మద్యనే పోటీ అన్నారు. రైతు వేదికలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా నిలిచాయే తప్ప రైతులకు ఉపయోగపడలేదన్నారు. నామినేషన్ పత్రాలతో వచ్చిన గాదరికిషోర్‌కు వందల కోట్లు ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎసెస్సీ జిల్లా అధ్యక్షుడు దున్నపోతు చంద్రశేఖర్, పరమేష్, అక్బర్, దీలిప్, యాకన్న తదితరులు పాల్గోన్నారు.

## రక్తదానం చేసిన ఎస్‌జేపి ఫౌండేషన్ సభ్యులు



సుబేదారి, జూన్ 9, మనం న్యూస్ : శుక్రవారం ఎస్‌జేపి ఫౌండేషన్ వారు ఎండి నెహాల్ పుట్టినరోజు పురస్కరించుకొని స్వచ్చందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన రక్తదాతలను రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలక వర్గ సభ్యులు డాక్టర్ ఎం శేషుమాదవ్, ఎస్‌జేపి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి రాజ్ కుమార్ రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. అనంతరం ఈవి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాత లను అబినందించినారు. ఈ కార్యక్రమంలో అర్గనైజేషన్ సభ్యులు రక్త దాతలు దీపక్, సతీష్, కె శరత్ రెడ్డి, మిత్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి



లింగాల ఘనపురం, జూన్ 9, మనం న్యూస్ : విద్యుత్ షాక్ తగిలి ఆవు మతి చేందిన సంఘటన మండలంలోని బండ్లగూడెంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం లింగాల ఘనపురం గ్రామానికి చేందిన ఇట్టుకల సత్యనారాయణ అనే రైతు బండ్లగూడెం గ్రామంలో తన వ్యవసాయ భావి దగ్గర ఆవులను మేపుతున్న క్రమంలో ఆవుకు ట్రాన్స్‌ఫారం తగిలి అక్కడికక్కడే ఆవు మతి చెందింది. ఆర్థికంగా 70 వేయిలు నష్టం వచ్చినట్లు రైతు వాపోయాడు.

## నిరుపేద మృతికి గ్రామస్తుల అండ



బచ్చన్నపేట, జూన్ 9, మనం న్యూస్ : శుక్రవారం మండలంలోని వంగ సుదర్శన్ రెడ్డి నగర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జంగం రాజలింగం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి చలించి 5 వేలు దహనసంస్కరణాలకు అందించారు. అనంతరం గ్రామస్తులను కూడ కోరగా వంగ రత్నాకర్ రెడ్డి 5 వేలు, నల్ల నాగుల వెంకట చారి 5 వేలు, ముశిని రాజు 2వేలు, బావండ్ల కష్ణంరాజు 2 వేలు, గొడుగు శ్రీనివాస్ 2 వేలు, పూర్ణచందర్ రెడ్డి 2వేలు మరియు గ్రామస్తులందరూ కలిసి సుమారు 50 వేల రూపాయలు పోగు చేసి ఆర్థిక సహాయంగా మతుడి భార్య అన్నపూర్ణ కు అందజేసి మేము ఉన్నామని భరోసాను ఇచ్చి తమ ఉదారతను చాటారు. మతుడికి భార్య ఒక కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చవాన్ నరేష్ సత్యనారాయణ రాజు చిలక బాలయ్య అన్వర్ సిద్ధిరాములు రామచంద్రం శ్రీకాంత్ ధనంజయ కుమార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంబరాలు

- తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాల అమలు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, జూన్ 9, మనం న్యూస్ : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుంది.అని పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి గ్రామీణ నీటి పారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం రాయపర్తి మండల ములోని కిష్టాపురం క్రాస్ రోడ్డు వద్ద గల విఆర్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పై సమీక్షా సమావేశంతో పాటు లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాలకు చెందిన చెక్కులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అన్ని వర్గాల ప్రజలకు మధ్య వర్గాల కులాలకు మతాలకు న్యాయం చేయలేదు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఒక్కకులం, ఒక మతం అనే తేడా లేకుండా అందరినీ సమాన దష్టితో చూస్తూ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు అన్ని కులాల వారికి సమాన ప్రతినిత్యం కల్పిస్తూ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరేలా కషి చేస్తున్నారని ఆయన మహానీయుడని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా రైతన్నలు సంబరాలు పలికారు. రాయపర్తి మండలం లోని కల్యాణ లక్ష్మి, గొర్రెలు, సీఎం రిలీఫ్ ఫండ్, వివిధ కుల వత్తుల గల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనిమిరెడ్డి జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్, రాయపర్తి మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహ నాయక్ కార్యదర్శి టిఆర్ఎస్ జిల్లా నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపిటిసి, డిఆర్డిఓ పిడి సంపత్ రావు, తాహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్ ఈవోపిఆర్డి రామ్మోహన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సంక్షేమ సంబరాలు



స్టేషన్ఘన్పూర్, జూన్ 9, మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈఆర్ఎల్ గార్డెన్ లో పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి ఇతర సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ సంక్షేమ సంబరాలు నిర్వహించారు జరికార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రారంభించారు. స్థానికస్టేషన్ఘన్పూర్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఈరోజు నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు అభివద్ధి చేయడం వలనే మాకు సహకరించడం వలన ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానని ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలలో నిర్వహిస్తా ఉంటే కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులకు ఎందుకు జనుకు పుడుతుందని వారన్నారు రాష్ట్రంలో సాగునీటి రంగం అదేవిధంగా విద్యారంగం వైద్యరంగం గ్రామాల అభివద్ధి దళిత బంధు అనేక కుల సంఘాలను ఆదుకున్న ఘనత చంద్రశేఖర రావుకి దక్కిన ధన్యవాదాలు అన్నారు. ఈరోజు 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజలు అండదండలిస్తున్నారని అపూర్వంగా స్వాగతం పలుకుతున్నారని అభివద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడతా ఉంటే ఇంకా అభివద్ధి చేయలేదంటూ ముఖ్యమంత్రి పైన ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సరియైన విధానం కాదని వారన్నారు దమ్ముంటే అభివద్ధికి సహకరించాలని వారన్నారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నానని అనునిత్యం గ్రామాలలో తిరుగుతూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఈ గ్రామానికి ఏది అవసరము పార్టీ కార్యకర్తలు అధికారుల సూచనలు సలహాలతోటి పనిచేస్తున్న నని వారన్నారు రానున్న రోజులలో కూడా మరిన్ని నిధులు తీసుకోవచ్చే అభివద్ధి చేసేందుకు కషి చేస్తానని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మతాన్ని జయముతో ఉన్నారని వారన్నారు. సమావేశంలో ఆర్డీఓ కష్ణవేణి, తాహసిల్దార్ పూల్ సింగ్ చౌహన్, జడ్పిటిసి మారపాక రవి, ఎంపిపి రేఖ గట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, ఎంపిటీసీ లు గన్ను నరసింహులు, రాజు, దయాకర్, లింగన్నలతోపాటు మహిళా నాయకులు నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు

- కొండ గొర్రె మాంసం పట్టివేత, ఒకరి అరెస్ట్
- ఎఫ్ఆర్ఓ కిరణ్ కుమార్



మల్హార్, జూన్ 9, మనం న్యూస్ : అటవీ ప్రాంత సమీపంలోని గ్రామస్తులు అటవీ జంతువులను వేటాడి వధించిన పక్షంలో అటవీశాఖ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూరు రేంజర్ కిరణ్ కుమార్ హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం శాత్రాజుపల్లి గ్రామ సమీపంలోని అడవిలో కొండ గొర్రెను వేటాడి వధించి మాంసం కొందరికి విక్రయిస్తున్నాడన్న ఖచ్చితమైన సమాచారంతో అటవీశాఖ అధికారులు దాడి చేయగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న కొండ గొర్రె మాంసం లభ్యమైనట్లు రేంజర్ కిరణ్ కుమార్ తెలిపారు. కొండ గొర్రె మాంసాన్ని కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ శ్రీనివాసరెడ్డి, కొమురయ్య, బీట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సూర్యాపేట టౌన్, జూన్ 9 మనం న్యూస్‌: ప్రజల ఆరోగ్యం పట్ల మరింత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కోట చలం అన్నారు. శుక్రవారం జిల్లా పరిధిలోని సూపర్‌వైజర్లు, పల్లె దవాఖాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాలలో సహజ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, తల్లి పిల్లల ఆరోగ్యంపట్ల మరింత శ్రద్ధ వహిం చాల న్నారు. అదేవిధంగా ఈనెల 14 తేదీన దశాబ్ది ఉత్సవాల సంద ర్భంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఘనంగా కార్యక్రమాలను నిర్వహిం చాలని, నాలుగు నియోజకవర్గాలలో ప్రత్యేక అధికారులను నియ మించి, అన్ని శాఖల సమన్వయంతో వైద్యారోగ్య దశాబ్ది ఉత్స వాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డా.సాహిత, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డా.కళ్యాణ చక్రవర్తి, మాత శిశు సంరక్షణ అధికారి డా. నాజియా, భాస్కర్, సైదులు, సాంబశివరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు బీసి బంధు ఇవ్వాలి



తిరుమలగిరి, జూన్ 9 (మనం న్యూస్): జనాభాలో 50శాతంపైగా ఉన్న బీసీ కులాలకు దళిత బంధు మాదిరిగా బీసీ బంధు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ శుక్రవా రం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ కులవృత్తులకు లక్ష రూపా యాలు ఇచ్చి చేతులు దులుపుకో వాలని ప్రభు త్వం చూస్తుందని చెప్పారు. బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి బీసీ కుటుంబానికి రూ. 10లక్షల ఇవ్వాలని కోరారు. ఆలు లేదు సూలు లే దు కొడుకు పేరు సోమలింగం అనే సామేత మాదిరిగా కుల వృత్తులకు లక్ష రూపాయాల పథకం ప్రభుత్వం ప్రకటిం చగానే దళారుల జోల పట్టుకొని అప్పుడే గడపగడపకు తిరగడం మొదలు పెట్టారని చెప్పారు. కులవృత్తుల పథకంలో గౌడ, యాదవ, ముదిరాజ్ పలు కులాలను విస్మరించారన్నారు. బీసీ కులాల వారికి పది లక్షల రూపాయలు పథకం అందించేలా బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో ఎగిరేది వైఎస్ఆర్‌టిపి జెండానే : పిట్టా




సూర్యాపేట టౌన్ జూన్, 9 మనం న్యూస్‌: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్నాలేకున్నా రాష్ట్రంలో ఎగిరేది వైఎస్సార్‌టిపి జెండానే అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిట్టా రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహసంగా చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను ఎవరి స్వప్రయోజనాల కొరకు నిర్వహిస్తున్నారో తెలియకుండా పోయిందని, ఇచ్చిన హామీలు ఏం నెరవేర్చారని చెప్పి ఉత్స వాలు జరుపుకుంటున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూం, రైతు రుణామాఫి, ఫీజు రీయింబర్స్ మెంట్ , దళితబంధు పథకంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పర్సంటేజ్‌లు తీసుకున్నందుకు, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్లు అవినీతి చేసినందుకు ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ దశాబ్ది ఉత్సవాల పేరిట దాదాపు రూ. 5వందల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయ డం దుర్మార్గమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం కేసిఆర్, మంత్రులకు, ఎమ్మెల్యేలకు తగిన బుద్ధి ప్రజలే చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, డేగల రమేష్ నాయుడు, తాడూరి జనార్ధన్, గోర ంట్ల సంజీవ, పిప్పర సతీష్, ఎండి రఫీ, శాంతి కుమార్, రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కుల, చేతి వృత్తుల వారికి

# అండగా కేసీఆర్ సర్కార్

- తెలంగాణలో సంక్షేమ పథకం అందని కుటుంబం లేదు
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, జూన్ 9 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని కుటుంబం లేదని, మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలు అమలు చేస్తున్న గొప్ప మానవతావాది ముఖ్యమంత్రి కేసీఆర్ అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కే పురం లోనీ ఓ ఫంక్షన్ హల్‌లో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'తెలంగాణ సంక్షేమములో స్వర్ణయుగం' నిర్వహించిన కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్ళు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది,దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అనేక కులాలకు అండగా ఉంటూ పలు కార్యక్ర మాలు చేపడుతూ తాజాగా కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించటొ ఎంతో గొప్ప విషయం అని అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో ఆసరా పథకానికి దాదాపు58600 కోట్లు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. ఈ సంటవత్సరం దళిత బంద్ కోసం 1700 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి కులానికి ఎంతో లబ్ధి చేకూరుతుంది అని అన్నారు. ఖాళీగా ఉంటే ఇల్లు నిర్మాణం చేపట్టుకోవడానికి ప్రభుత్వం నుండి 3 లక్షటల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. 9 ఏండ్ల కాలంలో దాదాపు ఎస్సీల అభివృద్ధి కొరకు లక్ష కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథ కం ద్వారా రాష్ట్రంలోని 12 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. అభివృద్ధి , సంక్షేమంతో తెలంగాణ రాష్ట్రం పరుగులు పెడుతుందన్నారు.ఆర్కే పురం సరూర్నగర్ డివిజన్లకు సంబంధించి 1000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచడం జరిగింది అన్నారు.కుల,చేతి వృత్తు లకు సంభందించి 9 మంది లబ్ధిదారులకు ,సరూర్ నగర్ స్వయం సహాయక సంఘానికి ఒక కోటి 25 లక్షల రూపాయల రుణాల చెక్కు లను,షాది ముబాతరక్ కింద మంజూరు అయిన చెక్కులను 31 మందికి పంపిణీ చేసి,నూతన జంటలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దయానంద్ గుప్తా, యెగ్గెం మల్లేశం, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, కందుకూరు జెడ్పిటితసి జంగారెడ్డి, ఆర్డీవో సూరజ్ కుమార్, జోనల్ కమిషనర్ పంకజ, తహసిల్దార్ జయశ్రీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజ న్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ , నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, సాజిద్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నా రాయణ, పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల పట్ల ఎందుకంత వివక్ష ?

- లక్ష రూపాయల రుణం ఇచ్చేందుకు వెనుకడుగు
- సుప్రీం కోర్టు చెప్పినా బీసీ – ఏ జాబితాలో చేర్చేందుకు ఎందుకు జాప్యం
- రాష్ట్ర రాజకీయాలను శాసించే శక్తి ఉన్న ముదిరాజులను బలహీనపరిచే కుట్రలు సర్కారు మానుకోవాలి
- కులస్తులను ముదిరాజ్ సంక్షేమ సంఘం అండగా నిలుస్తుంది
- గోనెల కుమారస్వామి ముదిరాజ్



ఎల్బీనగర్, జూన్ 9 (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం ముది రాజుల పట్ల ఎందుకంత వివక్ష చూపుతుందో సమాధానం ఇవ్వాలని ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనెల కుమారస్వామి ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన శుక్రవారం మాట్లాడారు. బీసీలకు లక్ష రూపాయల రుణమిస్తున్నట్లు ప్రకటించిన తెలంగాణ సర్కార్ ఆ జాబితా లో ముదిరాజులను చేర్చకపోవడం సరికాదని అన్నారు. చేపల పంపిణీలో కూడా ముదిరాజులకు వివక్ష ఎదురైందని విమర్శించారు. రుణాలకు దరఖాస్తు చేసుకునే సమయాన్ని తక్కువ గా ఇచ్చి బహుజనులను అవ మానించే విధంగా ప్రభు త్వం వ్యవహరించడాన్ని తప్పుప ట్టారు. ఇది ముదిరాజుల పట్ల బహుజనుల పట్ల ప్రభు త్వానికి ఉన్న చిన్న చూపును సూచిస్తు ందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిం చాలన్నారు. ముదిరా జులను బీసీ – డి నుంచి బీసీ – ఏ జాబితాలోకి చేర్చే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు సూచనలను పెడచెవిన పెట్టేలా ప్రభుత్వం వ్యవహ రించడం అన్యాయం అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో ముదిరాజుల జనాభా 50 లక్షలకు పైగా ఉందన్నారు. అటువంటి ముదిరాజులను రాజకీయంగా, సామాజికంగా బలహీనపరిచేందుకు ప్రభుత్వం కుట్రపూరి తంగా వ్యవహరి స్తోందని అనుమానాలను వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపిం చుకునేందుకుముదిరాజులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కేటాయిం చాలని సూచించారు. తమ కులస్తులకు న్యాయం జరిగే వరకూ ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు అల్లాదుర్గం సురేష్,ప్రధాన కార్యదర్శి బాలు గారి నరసింహులు ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ముదిరాజులకు చట్టపరంగా రావాల్సిన హక్కులను సాధించుకుంటామని అన్నారు. తమకు ప్రాధాన్యం కల్పించే రాజకీయ పార్టీలకు మద్దతు ఇస్తామన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ముదిరాజు లను ఏక తాటిపైకి తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కుమారస్వామి ముదిరాజ్ తెలిపారు.

## ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందివ్వడమే మా లక్ష్యం

- చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.కె మహాపాత్ర




ఎల్బీనగర్, జూన్ 9 (మనం న్యూస్) : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందియడమే మా ప్రధాన లక్ష్యమని చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ కె మహాపాత్ర అన్నారు. గురువారము ఖాతా దారులకు మరింత చేరువ అయ్యేందుకు, ఇంతకుముందు ఉన్న కస్టమర్లను తిరిగి బ్యాంకు రప్పించేందుకు' మెగా అవుట్ రీచ్' పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని గురువారం ఆర్కే పురం లో నిర్వహించారు. యూనియన్ బ్యాం క్ ఆఫ్ ఇండియా జ్యూజీ రీజియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో సుమారు 120 మంది ఖాతాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్కే మహాపాత్ర మాట్లాడుతూ బ్యాంకుల విలీనం తర్వాత గడిచిన మూడేళ్ల లో కొద్దిమంది ఖాతాదారులు ఖాతాలు రద్దు చేసుకోవడం కానీ, వేరే బ్యాం కుకు మారడం గాని జరిగిందన్నారు. డిజిటల్ సేవలు మెరుగుపరచుకోవడం ద్వారా ఖాతాదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకో వడం ద్వారా కొత్త ఖాతాదారును పొందడానికి యూనియన్ బ్యాంక్ ఎల్లప్పు డు కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ జోనల్ మేనేజర్ భాస్కరరావు మాట్లా డుతూ విద్యా రుణాలు అందించడంలో యూనియన్ బ్యాంకు ముందంజలో ఉందని, అతి తక్కువ వడ్డీ రేట్లు సులభతరమైన షరతులతో 40 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా మెరిట్ విద్యార్థులకు విద్య రుణాలు అందిస్తుం దన్నారు. కోటి రీజినల్ హెడ్ కల్యాణ వర్మ మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ, హౌసింగ్, విద్య రుణాలు అతి తక్కువ వ్యవధి లోనే అందిస్తున్నామన్నారు. సుమారు 103 కోట్ల విలువగల వివిధ రుణాలను ఖాతాదారులకు అందజే శారు. ఈ కార్యక్రమం లో ఏజీఎంలు విశ్వేశ్వర్, రఘునాథ్,జమ్మి లాల్, పలు శాఖల మేనేజర్లు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ గ్రేటర్ అధ్యక్షులుగా వల్లెం భరత్ రాజ్

- గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా లయన్ నాగ సాయి సంపత్





ఎల్బీనగర్, జూన్ 9 (మనం న్యూస్) : జాతీయ మానవ హక్కుల కమిటీ గ్రేటర్ హైదరాబాద్ శాఖ అధ్యక్షులుగా లయన్ వల్లెం భరత్ రాజ్,గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా లయన్ నాగ సాయి సంపత్ లు ఎన్నిక య్యారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు గ్రేటర్ కార్యవర్గ సమావేశం ఎన్నికల ఇంచార్జి కేశమౌని యాదయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్ర య్య మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా సంస్థ బలోపేతం కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ గ్రేటర్ పరిధిలోని అన్ని కమిటీలను పూర్తిచేయాలని ఆదేశించారు. గౌరవ సలహా దారుగా డాక్టర్ లయన్ కేశమౌని యాదయ్య గౌడ్,ఉపా ధ్యక్షులుగా లయన్ గట్టుపల్లి శ్రీనివాసరావు ,సంయుక్త కార్యదర్శి లయన్ మురళీ మనోహర్ , సగిలి సుబ్బారెడ్డి, నిడదవోలు వీర రాజు, ప్రచా ర కార్యదర్శిజి. సంతోష్ యాదవ్, హైదరాబాద్ గ్రేటర్ కమిటీ కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి పరమే శ్వర్, రాష్ట్ర సలహదారు డాక్టర్ ఆకుల రమేష్ పాల్గొన్నారు.

## గంగాభవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజ



పెద్దవంగర, జూన్ 9, (మనం న్యూస్) : యాదవుల కులదైవం గంగాభవాని ఆలయ నిర్మాణానికి యాదవ సొసైటీ నాయకులు శంకుస్థాపన చేశారు, శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఉన్న పెద్దచెరువు గట్టు దగ్గర యాదవుల ఆరాధ్య దైవం గంగ భవాని దేవత ఆలయ నిర్మాణానికి యాదవ సొసైటీ సంఘం అధ్యక్షులు కుమారస్వామితో కలిసి సొసైటీ ప్రధాన కార్యదర్శి కందుల బుచ్చన్న కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కందుల బుచ్చన్న మాట్లాడుతూ గంగాభవాని ఆలయాన్ని త్వరలో నిర్మాణం పూర్తి చేసి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలి పారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామ చంద్రయ్య శర్మ, యాదవ సొసైటీ సభ్యులు యాకయ్య, శ్రీనివాస్, కొమురయ్య, లింగయ్య, రవి, సారయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక సాయం



త్రి పురారం, జూన్ 9 (మనం న్యూస్): త్రిపురారం మండలం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిరుపేదలకు బుసిరెడ్డి పాండు రంగారెడ్డి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం నాయకులు అనుముల అనంతరెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, జార్జి రవి, చిరంజీవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనర్‌తో సహ ముగ్గురు ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు



వరంగల్, జూన్ 9, మనం న్యూస్ : ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న మైనర్ తో సహ ముగ్గురు దొంగలను సిసిఎస్ సుబేదారి పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరినుండి రెండు లక్షల 75 వేల రూపాయల విలువైన మూడు ద్విచక్ర వాహనాలతో పాటు రెండు సెల్‌ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి క్రైమ్స్ ఏసిపి డేవిడ్ రాజు వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన మైనర్ బాలుడితో పాటు మరో ఇద్దరు నిందితులు విసునూటి రవీందర్ అలియాస్ బబ్లూ వయస్సు 21, అలుగు నరసింహ రావు, వయస్సు 20 ఈ ముగ్గురు నిందితులు హనుమకొండ హంటర్ రోడ్డులోని దీనదయాల్ నగర్ చెందిన వారు కావడంతో వీరి మధ్య స్నేహం కుదరటంతో ఈ ముగ్గురు నిందితులు మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. వీరిలో బాల నేరస్థుడు గతంలో హనుమకొండలోని పద్మాక్షీ దేవాలయంలో హుండీ పగులగొట్టి. డబ్బు చోరీ చేసిన సంఘటనలో బాల నేరస్తుడుని పోలీసులు అరెస్టు చేయగా, మిగితా ఇద్దరు నిందితులు కుడా గతంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడి పోలీసులకు చిక్కారు. పోలీసులు అరెస్టు చేసిన ఈ ముగ్గురు నిందితులు గత నెల హనుమకొండ, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇంటి ముందు పార్కు చేసిన రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేయగా గత నెల 20 వ తేదిన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెంది రోడ్డుపై పడివున్న మతుడికి చెందిన ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేసారు. ఈ ద్విచక్రవాహన చోరీలకు సంబంధించి కేసుల నమోదు కావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అదేశాల మేరకు క్రైమ్స్ డిసిపి మురళీధర్ అధ్వర్యంలో క్రైం విభాగానికి చెందిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియో గించుకోని నిందితులను గుర్తించడం జరిగింది. శుక్రవారం ఉదయం నింది తులు చోరి చేసిన వాహనంపై ముగు ్గరు నిందితులు హంటర్ రోడ్ లోని రాజ్ పెల్ పరిసరాల్లో సంచరి స్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమా చారం రావడంతో పోలీసు లు నిర్వహించిన వాహన తనీఖీల్లో ఈ మగ్గురు నిందితులు పోలీసులకు చిక్కారు. వీరిని పోలీసులు అదుపు లోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన దిచక్ర వాహనాల చోరీలను అంగీకరించారు.. నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరి చిన క్రైమ్స్ డిసిపి మురళీధర్, క్రైమ్స్ ఏసిపి డేవిడ్ రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, సుబేదారి ఇన్స్పెక్టర్ షూకూర్, సిసిఎస్, సుబేదారి ఎస్ఐ లు యాదగిరి, రమేష్, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, కానిస్టేబుళ్ళు చంద్రశేఖర్, సదానందం, వినోద్, నజీరుద్దీన్, శ్రీకాంత్ తోపాటు సుబేదారి పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

- ఉత్తమ్‌కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే సైదిరెడ్డి
- మూడేండ్ల కాలంలో రూ. 3500కోట్ల అభివృద్ధి
- తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





హుజూర్‌నగర్, జూన్ 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అనసూర్య గడ్డిరెడ్డి పంక్షన్‌హాల్‌లో హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ సంక్షేమ సంబరాలు శుక్రవారం జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రగతి సంక్షేమ పథకాలు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఆసరా పెన్షన్‌లు, గురుకుల మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలపై సంబంధిత శాఖల అధికారులు నివేదిక ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... అభివృద్ధి సంక్షేమ పథకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్నదని ఆడబిడ్డల పెళ్ళికి డబ్బులు ఇచ్చే ప్రభుత్వం ఒక్క తెలంగాణ రాష్ట్ర తప్ప ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, వ్యవసాయానికి ఉచితం 24గంటల విద్యుత్, కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్, కేసీఆర్‌కిట్టు, విద్యా ఉపాధి అవకాశాలు, మనఊరు-మనబస్తీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠ శాలలో మౌలిక వసతులు, పల్లె, బస్తీ దవఖాణాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజ కవర్గంలో నేను ఎమ్మెల్యేగా గెలిచి మూడేండ్ల పాలన కాలంలో 30సం వత్సరాల్లో జరగని అభివృద్ధి పనులు చేపడుతూ రూ. 3500కోట్ల రూపాయల పనులు చేశామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై విమర్శలు చేస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బహి రంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకు లకు పదవులు, అధికారమే తప్ప ప్రజల అభివృద్ధి సంక్షేమం పట్టవన్నారు. మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, ముడావత్ పార్వతి కొండానాయక్, జెడ్పీటీసీ బానో త్ జగన్ నాయక్, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యుద్ధ వీరుడు కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిరస్మరణీయం

- టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, జూన్ 9(మనం న్యూస్) : దేశం కోసం కల్నల్ సంతోష్ బాబు చేసిన త్యాగాన్ని భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా కోదాడలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యుద్ధ వీరుడు సంతోష్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు కల్నల్ సంతోషబాబు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగ వీటి రామారావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగని ప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు గరినె శ్రీధర్,వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు భరత్ కుమార్, ఉప్పల నవీన్, యదా కిరణ్, భరత్ చంద్ర, బండారు శ్రీనివాసరావు, సాయి, వెంపటి ప్రసాద్, రంజిత్, పైడిమర్రి సతీష్, రామారావు, పోలిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోదా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం





హుజూర్‌నగర్, జూన్ 9, మనం న్యూస్: పట్టణంలోని మఠం పల్లి బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ గోదాపద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. శుక్రవారం వేధపండితుల ఆధ్వర్యంలో మంగళవా యిద్యాల చప్పుళ్ళతో, అశేషభక్త నడుమ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పద్మావతి గోదా వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి, పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌ప ద్మావతి కళ్యాణమహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు దేవరం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పశ్యనారాయణరెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి, ప్రధానార్చకులు శ్రీరంగం సతీష్‌కుమారచార్యులు, పవన్ కుమార చార్యులు, దామోద రచార్యు లు, భక్తులు పాల్గొన్నారు.

## లాయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఎల్‌సి



హాలియా, జూన్ 9(మనం న్యూస్) : హాలియా మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు, అడ్వకేట్ అబ్దుల్ హలీం జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. కేక్ కట్ చేసిన తధనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు అనుముల మండల ఎంపిపి గౌరవ సలహాదారులు ఆవుల పురుషోత్తం యాదవ్, తిరుమలగిరి సాగర్ ఆంగోతు ఎంపీపీ భగవాన్ నాయక్, మైనారిటీ జిల్లా నాయకులు అంజద్ ఖాన్, అబ్దుల్ సోహెల్ సాగర్, ఉద్యమ కారులు గుంటక మధుసూదన్ రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే భాస్కరరావు



మిర్యాలగూడ టౌన్, జూన్ 09 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాకల్ వాడి పాఠశాల కరపత్రాన్ని ఎమ్మెల్యే భాస్కర్ రావు, ఎంఈఓ బాలాజీ నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ కి దీటుగా విద్య అందిస్తున్నారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమములో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 70 పాఠశాలల్లో ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయన్నారు. ఫర్నిచర్ తో పాటు 127 ఉన్నత పాఠశాలలకు స్మార్ట్ క్లాసు లు ఏర్పాటు చేస్తున్నామని,తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగం గా ఈ నెల 20 నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం రాగిజావ తో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం అందించనున్నారని,ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లతో 6 నుండి 10వ తరగతులకు ఉచిత నోట్ బుక్స్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం ర్యాలీ ప్రారంభించి,ఆర్డీవో బి చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా మెరుగైన విద్యను పొందాలన్నారు.క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే అన్ని మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అంది స్తున్నారన్నారు.ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో 100% ఫలితాలు సాధించిన బకల్ వాడి లో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోనే ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి ( 90/90) అందులో 10 మంది విద్యార్థులు ఉన్నతమైన గ్రేడ్ సాధించారని తెలిపారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని బకాల్ వాడి ఉపాధ్యాయులు ఎంఈఓ బాలాజీ నాయక్ తో కలిసి ఫ్లెక్సీలు చేతబూని కరపత్రాలను అందజేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ కస్తూరి,సిహెచ్. నారాయణరెడ్డి,కర్నాటి శ్రీనివాస్,ఆక ఉమాశంకర్, ఎండి రహీం,ఫిజికల్ డైరెక్టర్ సైదులు,టి. శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశం,ఆర్ భగవాన్,ఎం సోమ్లా,అనిత, అపమాంబ,పద్మజ లున్నారు.

## మాజీ సర్పంచ్ మాతృమూర్తికి ఎమ్మెల్యే నివాళి



హాలియా, జూన్ 9(మనం న్యూస్) : అనుముల మండలం, చల్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి రావుల ఆకు మంచమ్మ దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు భగత్ కుమార్ పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్ , పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన కోటేష్ యాదవ్ , మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు,నడ్డి బాలరాజు యాదవ్, రావిల్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల, కుర్రు వృత్తికి రూ. లక్ష ఆర్థిక సాయం అందించాలి



చిట్యాల, జూన్ 9(మనం న్యూస్): ప్రభుత్వం బీసీ వృత్తి దారులకు ప్రకటించిన 1 లక్ష రూపాయల పథకాన్ని ఎరుకలు, కుర్రులకు కేటాయించాలని' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్యాలలోని భువనగిరి మెయిన్ రోడ్డుపై గల పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ఎరుకల, కుర్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. 1) కేసీఆర్ ప్రభుత్వం బీసీ వృత్తిదార్లకు చేసే 1 లక్ష రూపాయల పథకంలోకి ఎరుకల కుర్రుల బుట్టలు చాపలు అల్లే వృత్తిని చేర్చి ప్రతి వృత్తి దారుడికి 1 లక్ష రూపాయలు ఇవ్వాలి. 2) నకిరేకల్ నియోజకవర్గంలో వందల గ్రామాలలో వేల సంఖ్యలో ఉన్న ఎరుకల కుర్రులకు చిట్యాలలో ఎరుకల బాలుర గురుకుల విద్యాలయాన్ని, నకిరేకల్ లో ఎరుకల విద్యార్థినిల గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి.3) ప్రతి ఎరుకల కాలనీలలో విధిగా 'ఏకలవ్య స్మారక భవనా లను' ఏర్పాటు చేయాలి.4) నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి పథకం లో ఎస్టీ నూటికి 95 శాతంగా ఉన్న ఎరుకల కుర్రులకు దేశవ్యాప్తంగా రిజర్వేషన్లలో భాగంగా 10 శాతం లబ్దిదారులను అన్ని పథకాలలో ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా చట్టబద్ధంగా నిర్ణయించి, అమలు చేయాలి. 5) డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులలో ఎరుకల ఎస్టీ లకు 10 శాతం రిజర్వేషన్ల ద్వారా ఇండ్లను కేటాయించి ఇవ్వాలి. 6) అర్హులైన వారందరికీ వారి స్వంత ఇంటి స్థలంలో 3 లక్షలు కాకుండా 5 లక్షలు ఇ చ్చి ఇండ్లు నిర్మించాలి.7) నూతన పెన్షన్ లపై నిషేధం ఉంది. ఇటీవల వితంతువులు అయిన వారికి పెన్షన్ మంజూరు కావడం లేదు. నిషేధాన్ని ఎత్తివేసి నూతన పెన్షన్లను మంజూరు చేయాలి. 8) ఎరుకల కుర్రుల వృత్తి ప్రోత్సాహకానికై హరించి పోతున్న ఈత చెట్ల పెంపకానికి ప్రభుత్వ భూములను కేటాయించి, ఈత వనాలను పెంచా లి. ఈ సమావేశం 'కోనేటి యాదయ్య' అధ్యక్షతన జరిగింది. ఇందులో కోనేటి నాంచారయ్య, కోనేటి రాములు, బండమీది సైదులు, బిజిలి నాగమణి, కోనేటి పార్వతమ్మ, కోనేటి యశోద, కోనేటి సత్తమ్మ, మాను పాటి పరమేశ్, కూరాకుల యాదయ్య, కోనేటి కృష్ణయ్య, కోనేటి రవి, రుద్రాక్షి రామదాసు, ఉంగ్రాతి శ్రవణ్, నిమ్మచెట్టు చిరంజీవి, బుడ్డ లింగ స్వామి, మానుపాటి శంకర్, కోనేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మీ రెస్టారెంట్ పార్కింగ్ స్థలంపై విచారణ జరపాలి

- కమిషనర్‌కు వినతిపత్రం



హుజూర్‌నగర్,జూన్ 9,మనంన్యూస్: మున్సిపల్ పరిధిలోని ఇంది రా సెంటర్ సమీపంలో ఉన్న రాజ్యలక్ష్మీ రెస్టారెంట్ వెనుక భాగంలో ఉన్న ఖాళీస్థలం మున్సిపాలిటీ రోడ్డు అని దానిపై విచారణ చేపట్టాలని టీడీపీ రాష్ట్ర నాయకులు సోమగాని నరేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పట్టణానికి చెందిన కల్వకొలను రామనాథం ప్రసాద్ అనే వ్యక్తి మున్సిపల్ దారి స్థలంను మూసివేసి రెస్టారెంట్ వినియోగంకు వాడుతున్నారన్న విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అట్టి స్థలాన్ని ప్రజల వినియోగార్థం తీసుకురావాలని వినతిపత్రంలో కోరా రు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేశ్వర్లు, ఐల వెంకన్నగౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లి వద్ద ఆర్టీసీ బస్‌కి ఘోర రోడ్డు ప్రమాదం



చిట్యాల, జూన్ 9(మనం న్యూస్): నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెట్లకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్ ను ఆర్టిసి బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 40 మంది పైగా తీవ్ర గాయాలయ్యాయి. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. కోదాడ డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి కోదాడ కి వెళ్తుండగా ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నారు. గాయపడిన క్షతగాత్రులను నార్కట్ పల్లి లోని కామినేని హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు.

## క్షతగాత్రులను పరామర్శించిన ప్రియదర్శిని మేడి



చిట్యాల, జూన్ 9(మనం న్యూస్): నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం శివారులో జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నకిరేకల్ లో మీటింగ్ ముగించుకొని చిట్యాల కు వచ్చే క్రమంలో బస్ ప్రమాదం కి గురికాగా అటు వైపు వెళ్తున్న బిఎస్పి ప్రచార వాహనంలో క్షతగాత్రులను కామినేని హాస్పిటల్ కి తరలించారు. చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి శుక్రవారం పరామర్శించారు. శుక్రవారం కామినేని హాస్పిటల్ కు వెళ్లి అక్కడ వైద్య బృందాన్ని ఎప్పటికప్పుడు క్షతగాత్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం వైద్యులను మంచి వైద్యం అందించాలని వారిని ఆమె కోరారు. అనంతరం వారు మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రామన్నపేట కు చెందిన విఓఏ, అంగన్వాడీ, ఆశా వర్కర్లలను నకిరేకల్ లో మీటింగ్ వుంది అని పిలిచి ఈ ప్రమాదానికి కారణమైయ్యారు అని దుయ్యబట్టారు. ప్రభుత్వం కొత్త వారిని రిక్రూమెంట్ చేసుకోక పాతవారికే డబల్ డ్యూటీ వేయడం వల్ల వాళ్లకు నిద్ర సరిపోక ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. పేద ప్రజల ప్రభుత్వానికి లెక్క లేదా అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆర్టీసీలో కొత్త వారిని రిక్రూమెంట్ చేసుకొని ఎంప్లాయిస్ మీద భారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకు పల్లి శాంతి కూమార్,కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలిపురంలో బడిబాట




తిరుమలగిరి, జూన్ 9 మనం న్యూస్: బడిఈడు పిల్లలను బడి లో చేర్పించాలని మండల పరిధిలోని మాలిపురం గ్రామంలో ఎంపి యుపిఎస్ పాఠశాల ఉపాధ్యా యులు ఇంటింటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలలకు పంపాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంతుళ్లు మాట్లాడుతూ.... సర్కార్ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే భోదన, మద్యా హ్నా భోజన వసతి ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, అంజయ్య, భాస్కర్, నరేష్, భాస్కర్‌రావు, అంగన్‌వాడి కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలి

- 9 ఏళ్లలో తెలంగాణ అద్భుత ప్రగతి
- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,జూన్ 9 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రేకుర్తి శుభం గార్డెన్‌లో నిర్వహించిన సంక్షేమ సంబరాలు కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 104 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 126 గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 9 మంది కులవృత్తులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు ఆత్మగౌరవంతో బతుకుతు న్నారని అన్నారు. కుల వృత్తులకు జీవం పోయాలనే సంకల్పంతోఒక్కో కుటుంబానికి 1 లక్ష రూపాయలు సాయం అందిస్తున్నామన్నారు.పేదల సంక్షేమం కోసం కేసిఆర్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేదని అన్నారు.వృద్దులకు పెద్ద కొడుకుగా,ఒంటరి మహిళకు అన్నగా,ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా ఆసరైతున్నడని వెల్లడించారు.తెల్లారితే కేసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేది ఏమీ లేదని అన్నారు. బిసి కుల వృత్తుల కుటుంబాలకు కేసిఆర్ ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్యక్రమం నేటితో ప్రారంభమయ్యిందన్నారు. లబ్ధిదారులంతా దీనిని సద్వినియో గం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి గంగుల ఆకాంక్షించారు. కేసిఆర్ ప్రభుత్వం కుల వత్తులకు భరోసా కల్పించేందుకు ఆర్థికంగా తోడ్పాటు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. రానున్న రోజుల్లో మిగతా కుల వృత్తుల అర్హులైన లబ్ధిదా రులకు 1లక్ష రూపాయల చొప్పున అందజేస్తామని చెప్పారు. తెలంగాణ లో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. ఒక్కో విద్యార్థికి 1లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేస్తు న్నామని నాణ్యమైన విద్య,పౌష్టిక ఆహారం అందిస్తున్నమని తెలిపారు. కరీంనగర్ అభివద్ధికి తెలంగాణ ప్రభుత్వం 200 కోట్ల నిధులు కేటాయించిందని నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలి పారు. తెలంగాణ రాకముందు కరీంనగర్ ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అభివద్ధి కళ్ళముందే కనిపిస్తుందని కరీంనగర్ ఎలా మారిం దో గుర్తు చేసుకోవాలని అన్నారు.అనంతరం రజక, నాయీ బ్రాహ్మణ, అవుసుల, వడ్రంగి, చాకలి,ఆరే కటిక కుటుంబాలకు చెక్కులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ఎంపీపీలు పిల్లి శ్రీలత, తిప్పర్తి లక్ష్మయ్య కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు.. గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్.. మార్కెట్ కమిటీ చైర్మన్ వెడ్డవేని మధు.. బారాసా నగర అధ్యక్షులు చల్లా హరి శంకర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్.. బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనో హర్.. ఎమ్మార్వోలు వెంకట్ రెడ్డి నారాయణ సుధాకర్ పలువురు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.






## ఎందమందిని అరెస్టు చేస్తావ్ ?

- రానున్న రోజుల్లో సరైన గుణపాఠం చెబుతాం
- బీజేపీ నాయకుడు సురేష్‌రెడ్డి హౌజ్ అరెస్టు



పెద్దపల్లి, జూన్ 9 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి నియోజకవర్గ ముఖ్య నేత బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డిని పెద్దపల్లి పోలీసులు ముందస్తు హౌజ్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలలో పర్యటన ఉంటే పెద్దపల్లి బీజేపీ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ అంటే సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుందని, నీళ్ల,నిధులు, నియామకాలు ఏమయ్యాయని, అప్రజాస్వామికంగా మమ్ములను అరెస్టు చేయడం ఏమిటని మండిపడ్డారు. మాప్రాంతానికి రావాలని, స్థానిక ఎమ్మెల్యే, నాయకులు ఎంత అవినీతి చేస్తున్నారో తెలుస్తుందని అన్నారు. మీకు అధికారం ఇచ్చింది సుఫరిపరిపాలన చేయాలే తప్పా ఇలా బీజేపీ నాయకులను అరెస్టు చేయడం హాస్యస్పదంగా ఉందని, ఎంత మందిని అరెస్టు చేస్తారని మండిపడ్డారు. రానున్న రోజులలో సరైన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## పెళ్లి కూతురికి చీర బహూకరించిన గడ్డం నాగరాజు



శంకరపట్నం,జూన్ 9 (మనం న్యూస్) : శంకరపట్నం మండలం ములంగూర్ గ్రామానికి చెందిన జంపాల వనమాల సమ్మయ్య కూతురు మౌనిక వివాహము రాజశేఖర్‌తో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పెళ్లి కుమార్తె ఇంటికి బిజెపి మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి గడ్డం నాగరాజు వెళ్లి చీరను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్, మం డల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు సారయ్య, తుమ్మ రాజు, మల్లేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 12 నుండి 20వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

- జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ ఆధికారి కల్పన

పెద్దపల్లి, జూన్ 9 (మనం ప్రతినిధి) : జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 12నుండి జూన్ 20వ తేది వరకు జరుగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం సాయంత్రం పరీక్షలు జరుగుతా యని, ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 4126మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2255 మొత్తం 6381 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్‌ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేం6దంలోచీఫ్ సూపరింటెండెంట్, డిపార్మెం టల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షా ప్రశ్న పత్రాలు తెరవబడతాయని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంట ర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన ఆప్రకటనలో తెలిపారు.

## బీజేపీ పేరు వింటేనే సీఎం కేసీఆర్‌కు భయం

- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల గృహ నిర్బంధం



పెద్దపల్లి, జూన్ 9(మనం ప్రతినిధి) : సీఎం కేసీఆర్ మంచిర్యాల పర్యటన కోసం పెద్దపల్లిలో బీజేపీ నాయకులను పోలీసులు గృహ నిర్బందం చేశారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డిని ఆయన నివాసం నుండి బయటకు రాకుండా పోలీసులు ఫహార కాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి భాగోతం బట్టబయలు చేస్తారనే భయంతో ముందుస్తుగా గృహ నిర్బందం చేయడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అంటే భయంతో సీఎం కేసీఆర్ ఎప్పుడు పర్యటన చేసిన బీజేపీ నాయకులను ఎక్కడి కక్కడే బలవంతంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. వరిధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల ఊసురు పోసుకుంటున్న సీఎం కేసీఆర్‌కి తగిన గుణపాఠం చెపుతా మని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ సీనియర్ నాయ కులు ఠాకూర్ రాంసింగ్, మండలపార్టీ అధ్యక్షుడు పర్ష సమ్మయ్య, నాయకులు జంగ చక్రధర్‌రెడ్డి, పల్లె సదానందం, ఎండీ ఫహీం, వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, నూనేటి వెంకటేశ్‌లు ఉన్నారు.

## విద్యుత్ పునరుత్పాదక శక్తి గురించి మరిన్ని పరిశోధనలు చేయాలి



- వి.గంగాధర్, ఎస్ఈ

తిమ్మాపూర్, జూన్ 9 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మా పూర్ మండల కేంద్రంలోని స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఈ.ఈ.ఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోసిజమ్ 'విద్యుత్ 2023' అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన ముగింపు సదస్సుకు ముఖ్యఅతిథులుగా సూపరింటెం డెంట్ ఇంజనీర్ వి.గంగాధర్ (టీ.ఎస్.ఏన్.పి.డీ. సీ.ఎల్), డి.ఈ విజ యెందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. గంగాధర్ మాట్లా డుతూ విద్యార్థులు ప్రదర్శించిన పి.పి.టి ప్రదర్శనను చూసి విద్యా ర్థులను అభినందించారు. విద్యుత్ శక్తి ఆవశ్యకతను వివరిస్తూ విద్యుత్ శక్తి లేనిదే మానవ మనుగడ లేదని, రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృశ్య విద్యార్థులు మరింతగా విద్యుత్ పునరు త్పాదక శక్తి గురించి మరిన్ని పరిశోధనలు చేయాలని సూచించారు. అంతే కాకుండా విద్యుత్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, కావున ఈ.ఈ.ఈ విభాగం విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభను కన పరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనం తరం డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి డా.కే. చంద్రమౌళి మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, విలువైన సమయాన్ని కేటా యించి, విద్యా ర్థులకు మంచి సూచనలు, సలహాలు అందజేసి నందు కు గాను ఎస్ఈ, డీఈ లకు కృతజ్ఞతలు తెలు పుతూ ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. సి. హెచ్ శ్రీనివాస్, హెచ్.ఓ.డి డా.కే. చంద్రమౌళి తో పాటు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలు పల్లె ప్రజలకు మరింత చేరువలో

- సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్



సిరిసిల్ల, జూన్ 9 (మనం న్యూస్) : ఆర్టీసీ సేవలు పల్లె ప్రజలకు మరింత చేరువ చేయడానికి సిరిసిల్ల ఆర్టిసి డిపోలో 34 మంది గ్రామ బస్సు అధికారుల నియామకం చేశామని డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య హాజర య్యారు. డిపోల పరిధిలో గ్రామాల్లో నివసించే డ్రైవర్ కండక్టర్ ,ఇతర ఉద్యోగులకు గ్రామ బస్ అధికారులుగా బాధ్యతలు అప్పగించారు. వీరికి శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రత్యేకంగా టీ షర్ట్స్,ఐడి కార్డులు బ్యాగులు అందజేశారు. ఈ సంధర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూగ్రామ బస్సు అధికా రులు ఆర్టీసీ ద్వారా అందించే సేవలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. దివ్యాంగుల కు విద్యార్థులకు ఇచ్చే బస్సు పాసు రాయితీల గురించి, కార్గో పార్సెల్ సేవల గురించి,గ్రామాల్లో రవాణా అవసరాలు సమస్యల వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేస్తారని తెలిపారు. వివాహాది శుభకార్యా లకు ఆర్టీసీ బస్సుల చార్జీల గురించి వివరాలు తెలియ జేస్తారన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వారికి కేటాయించిన గ్రామాల్లో సర్పంచ్ మరియు సాధారణ ప్రజలతో సమావేశమై ఆర్టీసీ సేవలను వివరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్ శ్రీనివాస్ఎస్‌టిఐ సారయ్య, సేఫ్టీ వార్డెన్ రామ్ రెడ్డి నాయక్, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ, ప్రజాభివృద్ధి కోసం పని చేసే ఏకైక పార్టీ బిజెపి



- 9 ఏళ్లలో దేశ దిశా దశ మార్చిన మోడీ సర్కార్
- బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్, జూన్ 9 (మనం న్యూస్) : దేశ రక్షణ, ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఆ దిశగానే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాల నిర్వ హణలో భాగంగా మోర్చాల సమ్మేళనల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి ప్రకాష్ జవదేకర్ కరీంనగర్ వస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా 11న ఉదయం కరీంనగర్ పార్లమెంటు స్థాయి పత్రికా సమావేశం, అనంతరం వేములవాడలో జరిగే సీనియర్ పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొం టారని తెలిపారు. 12న వికాస్ తీర్థ్ కార్యక్రమంలో భాగంగా హుస్నా బాద్ సిద్దిపేట ఎల్కతుర్తి రహదారి పనులను ఆయన పరిశీలి స్తారని, అదేరోజు చొప్పదండి అసెంబ్లీ మోర్చా సమ్మేళన కార్యక్రమంలో ప్రకాష్ జవదేకర్ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ దుబ్బా ల శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దురుశెట్టి సంపత్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బండారి గాయత్రి, మండల అధ్య క్షుడు కడార్ల రతన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు జశ్వంత్. సుధాకర్ పటేల్, తణుకు సాయి కృష్ణ,అక్షయ్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది

- ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేవు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసర పెన్షన్
- పేదింటి విద్యార్థికి నాణ్యమైన విద్య
- 78.62లక్షలకు పైగా వివిధ పథకాల క్రింద లబ్దిదారులకు పంపిణీ
- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విఫ్ టి.భానుప్రసాద్‌రావు



పెద్దపల్లి, జూన్ 9(మనం ప్రతినిధి) : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లబ్ది చేకూరుస్తుందని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విఫ్ టి.భానుప్రసాద్‌రావు అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి నందన గార్డెన్‌లో నిర్వహించిన సంక్షేమ సంబు రాలలో ప్రభుత్వ చీఫ్ విఫ్ భానుప్రసాద్‌రావు, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలసంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబు రాలు జరుపుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఉండదని, పుట్టిన పిల్లల దగ్గర నుంచి ముసలి వాళ్ల వరకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలలో మానవీయ కోణం ఉంటు ందని, కేసీఆర్ కిట్ పథకం, కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్, రెసిడెన్షియల్ గురుకులాలతో నాణ్యమైన విద్య, గతంలో లేని విధంగా బీడి కార్మికులకు, ఒంటరి మహిళలకు, డయాలసిస్ పేషేంట్లకు మొద లగు వివిధ వర్గాల వారికి ప్రభుత్వం ఆసరా ఫించ న్లను అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అధికారులు పారదర్శకంగా అర్హులకు అందే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. బీసి కుల, చేతివృత్తులకు లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభిస్తారని, జూన్ 20తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేసి అందిస్తామన్నారు. జిల్లా లో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అర్హులైన వారందరికి అందిస్తున్నా మని, ఇంటింటా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంక్షే మ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలుస్తుందని, ఐటీ, పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అద్భుతంగా సంక్షేమ పథకాల అమలు చేయడం వలన దేశంలో తలసరి ఆదాయంలో మనతెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిందని అన్నారు.

### 36 పేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ...

సంక్షేమ సంబురాల సందర్బంగా పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 78లక్షల 60వేల నగదును వివిధ పథకాల క్రింద లబ్దిదారులకు అందజేశారు. బీసీకుల, చేతి వృత్తుల క్రింద 11మందికి లక్ష రూపా యల ప్రొసిడింగ్స్‌లను, 28మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు 28లక్షలు, 7గిరిజన లబ్దిదారులకు 8కోట్ల 77లక్షల విలువలతో 7స్వశక్తి యూనిట్లకు, 10దివ్యాంగులకు 7లక్షల 20వేలతో యూనిట్లు, లక్షా 75వేలు విలువ చేసే 2వాహనాలు, 46వేలు విలువ చేసే 2 ట్రై సైకిల్ వాహనాలను దివ్యాంగులకు పంపిణీ చేశామని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామంలో 29మంది నిరుపేదలకు 75గజాల చొప్పున 29 ఇంటి పట్టాలను, సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో 7మంది నిరుపేదలకు 75గజాల చొప్పున 7 ఇంటి పట్టాలను పంపిణీ చేశారు.

### రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభం..

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండో విడత గొర్రెల పంపిణీ యూనిట్ల పంపిణీ కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించి ఆరు యూనిట్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతలో 5వేల660మంది లబ్ది దారులకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేశామని, రెండో విడతలో మరో 6వేల 162 మంది లబ్దిదారులకు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ రేణుక, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రంగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

- 60 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు
- తొర్రూరులో 45 మంది జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూరు, జూన్ 9 (మనం న్యూస్) :ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సబండ వర్గాలకు సరిపోయే విధంగా వారి అభివృద్ధిలో భాగమవుతూ అనేక పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని వాటి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా అభివృద్ధి కూడా జరుగుతున్నదని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సంక్షేమ ఉత్సవాలు పాలకుర్తి నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా నియోజకవర్గంలో విస్తృతంగా



పర్యటిచారు. తెలంగాణ సంక్షేమ రంగంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి, తొర్రూరు, పాలకుర్తి కేంద్రాల్లో లో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు జరిగాయి. రాయపర్తి లో రాయపర్తి మండలం, తొర్రూరులో తొర్రూరు పెద్ద వంగర మండలాలకు, పాలకుర్తిలో పాలకుర్తి కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేశారు. ఆయాచొట్ల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, గొర్రెల పంపిణీ, బీసీ కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయంకు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. అలాగే తొర్రూరులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు అంద చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఛీటఛీొలు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సీఎం కెసిఆర్ నాయక త్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చింది అన్నారు. మన రాష్ట్రం, నియోజకవర్గం లో అమలు అవుతున్నన్ని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, ఆయా పథకాలను ప్రజలకు వివరించారు.ప్రతి ఇంట్లో సంక్షేమం... ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్నదే సీఎం కెసిఆర్ గారి లక్ష్యం. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు మన రాష్ట్ర ప్రగతికి గుర్తులు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి. సీఎం కెసిఆర్ గారికి అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళు. ఒక బండికి రెండు ఎడ్ల లాగా, అభివృద్ధి, సంక్షేమాలను సీఎం గారు సమానంగా నడిపిస్తున్నారు. అని మంత్రి తెలిపారు.

## ఘనంగా చెరువు పండుగ ఉత్సవాలు



కురవి, జూన్ 9 (మనం న్యూస్) : కురవి మండలం స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ బలపాల పి హెచ్ సి డాక్టర్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాలతియా లాలు సర్పంచ్, ఉప సర్పంచ్ లావణ్య, కురవి మండల సోషల్ మీడియా కన్వీనర్ మాలోత్ సూర్య నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరన్న,సెక్రెటరీ శ్రీనివాస్, వార్డు మెంబర్ రాజా, లోక్య, కృష్ణ, గ్రామ ముఖ్య నాయకులు బోయపోతుల సోమయ్య, వీరోజు స్వామి,అంగన్వాడీ టీచర్ ఓదెమ్మ,డీలర్ జ్యోతి, సి ఎ కల్పన, యూత్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ ఎత్తివేత- సభ్యత్వ పునరుద్ధరణ



తొర్రూరు, జూన్ 9 (మనం న్యూస్) : టీపీటీఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి పై దంతాలపల్లి మండల శాఖ, మహబూబాబాద్ జిల్లా శాఖలు తీసుకున్న సభ్యత్వ రద్దు నిర్ణయాన్ని రద్దు చేస్తూ సభ్యత్వాన్ని పునరుద్ధరించినట్టు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ తెలిపారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సంఘం పట్ల అంకిత భావం కలిగిన కార్యకర్త ఉపేందర్ రెడ్డి అని, అందుకే ఈ రోజు ముప్పారం కలాన్ పాఠశాలలో ఆయన సభ్యత్వం పునరిద్ధరించామన్నారు. ఈ కార్యాక్రమంలో సీనియర్ సభ్యులు బానోతు. రవీందర్, కె.హేమలత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. సభ్యత్వం పునరుద్ధరించినందుకు రాష్ట్ర కమిటీకి ఉపేందర్ రెడ్డి ధాన్యావాదాలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్



కురవి, జూన్ 9 (మనం న్యూస్) : నూతన వధూవరులను డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్, యువజన నాయకులుడి ఎస్ రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం కురవి మండల కేంద్రము ఓం పంక్షన్ హాల్లో తిర్మలాపురం వాసి బొమ్మ గాని నారాయణ -స్నేహలత ల కుమా రుడు భరత్ -రజనిల వివాహ మహోత్సవానికి హాజరై వధూవ రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, సీనియర్ పాత్రికేయులు సిహెచ్ శ్రీనివాస్,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ కల్లెపు సుధాకర్ , కల్లెపు శ్రీనివాస్, యూత్ నాయకులు కల్లెపు పవన్, కల్లెపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# పేద రైతులకు లేగ దూడలు పంపిణీ

- తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

తొర్రూరు, జూన్ 9( మనం న్యూస్): పేద రైతులకు లేగ దూడలను పంపిణీ చేసినట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. శ్రీ సోమేశ్వర గోసంరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జీకే తండాలో పది మంది పేద రైతులకు లేగ దూడలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు లేగ దూడలు వ్యవసాయంలో ఎంతో ఉపయోగపడతాయని, వ్యవసాయంలో లేగ దూడలను కొనలేని పేద రైతులకు గోశాల ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని సూచించారు. గోవులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, గోవు పేడ, మూత్రంతో సహజ సిద్ధమైన ఎరువును తయారు చేసుకొని వీటిని పంట,దుక్కిల్లో పోసుకున్నట్లయితే రైతులకు మంచి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో పశు గ్రాసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాలకు ఉచితంగా పశు గ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం ఐదు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గోరక్షకులకు కేటాయించాలని, తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గోరక్షకులకు ఎమ్మెల్సీగా నియమించాలని కోరారు. తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో బక్రీద్ పండుగ ఉన్నందున పశువులను కాళేబారాలకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పశువులను తరలించినట్లు కనపడితే స్థానిక గోశాలకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు అజ్మీర సంతోష్, సర్పంచ్ భానోత్ అచ్చమ్మ సోమ్లా నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట



బయ్యారం, జూన్ 9 (మనం న్యూస్) : బయ్యారం మండల కేంద్రం శివారున కొలువై ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారికి గౌడ కులస్థులు, ఆడబిడ్డలు అత్యంత వైభవంగా జలాభికం శుక్రవారం నాడు నిర్వహించారు. తొలుత బయ్యారం సంత రోడ్డులో నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టించారు. అనంతరం గౌడ ఆడ బిడ్డలు జలబిందెలతో వెంట రాగా యువకులు భారీ ప్రదర్శనగా బయలు దేరి శ్రీ కంఠమహేశ్వర స్వామి వారు ఆలయానికి చేరుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో తో జలాభిషేకం నిర్వహించారు. మండే ఎండను సైతం లెక్క చేయకుండా పిల్లలు వృద్ధులు మహిళలు సైతం ఐక్యమత్యం తో వేడుకలను జరుపుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో నూతన దంపతులు మృతి



మరిపెడ, జూన్ 9(మనం న్యూస్): ఇసుక లారీ, బైకు ఢీకొన్న ప్రమాదంలో నూతన దంపతులు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల శివారులో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మరి పెడ మున్సిపాలిటీ పరిధిలోని పూల బజారుకు చెందిన గోగునాథ్ సునీత, గోపి దంపతుల కుమార్తె అంజలి( 25), తునగర్ నారా యణ(27) తో మూడు నెలల క్రింద వివాహం జరిగింది. నారాయణ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ, జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలోనే నారాయణ అంజలి దంపతులు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై మరిపెడ బంగ్లాకు వస్తున్న క్రమంలో తానంచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని పెట్రోల్ పంపు సమీపంలోకి రాగానే ఇసుక లారీ ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో దంపతులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలు తండ్రి గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూ బాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు మరిపెడ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# టీచర్స్ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు



- ఎస్టియు జిల్లా అధ్యక్షులు సుధాకర చారి

తొర్రూరు, జూన్ 9 (మనం న్యూస్) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్ టి యూ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర చారీ అన్నారు. ఎస్టియు 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక హైస్కూల్లో ఎస్టియు జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరచారి మాట్లాడుతూ ప్రస్తుత పిఆర్సి గడువు జూన్‌లో ముగియనుందని, కొత్త పిఆర్సి ఈ ఏడాది జులై 1 నుంచి అమలు కావాల్సి ఉందన్నారు. దానికోసం నేటికీ కమిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన 33 నెలల ఏరియల్ నేటికీ విడుదల చేయకపోవడం సరికాదన్నారు. గ్రేడ్-2 పండితులు, పీఈటీల పదోన్నతుల న్యాయమైన చిక్కులను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి అసోసియేట్ అధ్యక్షుడు యాకయ్య, జిల్లా కార్యదర్శి చంద్ర మౌళి, నాయకులు రమేష్, హరికృష్ణ చారి, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, వెంకన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎంఇఓ

బయ్యారం, జూన్ 9 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి బి. పూల్ చంద్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రము లో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సౌకర్యాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, రెండు జతల ఏక రూప దుస్తులను అందించడమే కాక విద్యార్థుల కొరకు పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. బాలోకొన్నత పాఠశాల ప్రధానోధ్యాయురాలు బి. విజయకుమారి మాట్లాడుతూ బాలికలకు అన్నీ రకాల సౌకర్యాలను కల్పించడం తో పాటు వారి రక్షణ చర్యలు కూడా తీసుకుంటుందని అందులో భాగంగా మార్షల్ ఆరట్స్ ను సైతం నేర్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ నాయిని శ్రీనివాస రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, యూపిఎస్ రంగాపురం పాఠశాలల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సంక్షేమ సంబురాలు



మరిపెడ, జూన్ 09(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో డోర్నకల్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్, జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అనంతరం నియోజకవర్గంలోనీ ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, మునిసిపల్ చైర్మన్ సింధూర, మాజీ ఎంపీపీ వెంకన్న ,వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి,మాజీ ఒడిసిఎమ్మెస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీపీ జడ్పిటిసిలు ఎంపీడీవోలు ఎమ్మార్వోలు,తదితరులు పాల్గొన్నారు.

## రాజోలులో ఉత్సాహభరితంగా బడి బాట



కురవి, జూన్ 9 (మనం న్యూస్) : కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్పించుటకు నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో శుక్రవారం మరిపెడ డివిజన్ అత్మ చైర్మన్ తోట లాలయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోనే ఉన్నతమైన బోధన, నాణ్యమైన విద్య లభిస్తున్నదని.. ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా అనుభవం ఉండి ఉన్నత విద్యావంతులని, గ్రామస్థులు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఎటు వంటి పీజు లేకుండా నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి పిల్లల మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెప్పారు. ఈ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాంకుడోతు.బాలాజీ, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, భాస్కర్, రవికుమార్, వీరభద్రము, శ్రీరాములు,మహేష్, సునీల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులు

- విలువైన తెల్లరాయిని లారీలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు
- లారీ సీజ్

గార్ల, జూన్ 9(మనం న్యూస్): ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతు అక్రమంగా తెల్లరాయిని తరలిస్తున్న అక్రమార్కులను గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న పట్టుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం ఐదున్నర గంటల సమయంలో పుల్లూరు గ్రామ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గుగులోత్ భీమా దేవల్ల వెంకట గురువులు దేవల్ల వెంకటేశ్వరరావు ముగ్గురు కలిసి ప్రభుత్వ అనుమతి లేకుండా కొట్యా నాయక్ తండ సమీపంలో గల తెల్లరాయి గుట్ట నుండి సుమారు 80 వేల విలువగల 20 టన్నుల ఖనిజరాయిని దొంగతనంగా లారీలో లోడ్ చేసుకొని అక్రమంగా రవాణా చేస్తుండగా ముగ్గురు వ్యక్తులను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. గుగులోత్ భీమా దేవల్ల వెంకటగురువులు దేవల్ల వెంకటేశ్వర్లు మీద కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించుటకు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ ఎవరన్న అక్రమాలకు పాల్పడితే వారి శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకన్న హెచ్చరించారు.



## నిరుపేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, జూన్ 9 (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా పేద నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ సంక్షేమ సంబురాల్లో భాగంగా ఖమ్మం నగరం దోరేపల్లి ఫంక్షన్ హాల్లో శుక్రవారం లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ ఉత్వర్వు నెం.58, 59 క్రింద రఘునాధపాలెం మండలం 2, నగరపాలక సంస్థ పరిధి 28,30, 31, 32, 34, 46, 48 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు 148 పట్టాలు, ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ళు, ఇండ్ల స్థలాల పట్టాలను అందిం చామన్నారు. 2 వేల మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు అందించినట్లు తెలిపారు. దశాబ్ధి ఉత్సవాలు పూర్తయిన వెంటనే స్వంత స్థలం కలిగిన వారికి స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయలను అందించే ప్రక్రియను త్వరలోనే రూపకల్పన చేయడం జరుగు తుందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మరో 11 వందల మంది దళిత కుటుంబాలకు దళితబంధు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రజకులు ఇస్త్రీ షాపులకు, నాయి బ్రాహ్మణులకు సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కుల చేతి వృత్తుల పై జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు.
గొల్ల, కురుమలు ఆర్ధిక పరిపుష్టి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రెండవ విడతలో రూ.6,085 కోట్లతో 3.38 లక్షల మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపినీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జి.ఓ 58, 59 పథకం క్రింద ఎలాంటి ఆదెరువు లేని నిరుపదలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న వారికి ప్రభుత్వ వారి ఇంటిపై వారికి పూర్తి హక్కు కల్పించాలనే సంకల్పంతో ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు 2 వేల 500 మంది పేదలకు పైగా పెద్ద ఎత్తున పట్టాలను అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, పశుసంవర్ధక శాఖ జెడి.వేణుమనోహర్, బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, కార్పొరేటర్లు పగడాల నాగరాజు, శ్రీ విద్యా, కర్నాటి కృష్ణ, రాంమోహన్రావు, శ్రీకాంత్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, జ్యోతి రెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్, లక్ష్మి, గోవిందమ్మా, ఉమారాణి, కమల, రోజలిన, విజయనిర్మల, సరస్వతి, వైష్ణవి, రోషిని,కరుణ, రమ, లక్ష్మి, అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలలో భారీగా పాల్గొనండి

- టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల



కారేపల్లి, జూన్ 9 (మనం న్యూస్); తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలలో యువత భారీగా పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కోరారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మంజుల మాట్లాడుతూ ఇప్పటికే రైతు డిక్లరేషన్‌తో కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగిందని, ఇటీవల కాలంలో హైదరాబాదులో జరిగిన ప్రియాంక గాంధీ సభలో ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్‌తో యువతలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమకు న్యాయం జరుగుతుందని భావన కలిగిందని పేర్కొన్నారు. ఈ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ చరిత్ర స్వాతంత్ర సంగ్రామం, రాష్ట్ర చరిత్రకు సంబంధించిన ప్రశ్నలతో 60 నిమిషాల వ్యవధితో ఈ నెల 17వ తేదీన రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలో నియోజకవర్గస్థాయిలో గెలుపొం దిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కొంతమందికి ప్రోత్సాహ బహుమతులు సైతం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళకు విద్యుత్ ద్విచక్ర వాహనం బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 766189899 నెంబర్ కి మిస్ కాల్ ఇస్తే సంబంధిత క్విజ్ పోటీలలో పాల్గొనడానికి పూర్తి సమాచారం అడుగుతుం దని ఈ సమాచారం నమోదు చేసేటప్పుడు 2534 కోడును నమోదు చేసి ఈ ప్రక్రియ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసాల ఛాయాదేవి తదిత రులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో

# అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు



- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్

మణుగూరు, జూన్ 9 (మనం న్యూస్) : కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ నందు జరిగిన తెలంగాణ సంక్షేమ సంబరాల వేడుకలలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తో కలిసి రేగా కాంతారావు పాల్గొన్నారు. తొలుత వారికి పలు శాఖల ప్రభుత్వ అధికారులు ఘన స్వాగతం పలికార. అనంతరం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ ఫలా లు అందించి అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో పేద కుటుం బాలు తమ ఆడపడుచులు పెళ్లిళ్ల చేయడానికి ఇబ్బందులు పడేవారని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని అమలు చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న న్నాయన్నారు. ఆసరా పెన్షన్, రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్నా మని తెలిపారు. దళిత బంధు పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. మహిళలు బీడీ కార్మికులు నేత గీత కార్మికులకు ప్రభుత్వం నెలనెలా ఆసరా పింఛన్లు అందిస్తున్న దని అన్నారు దివ్యాంగులకు రూ.3106 వితంతువు లకు ఇతర కేటగిరీ ల వారికి, ఇతర కేటగిరీల వారికి రూ.2016 చొప్పున అందిస్తున్నా మన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రారంభించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ యాదవుల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారికోసం మేకలు గొర్లు సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన అందరికీ గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.





## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ఏర్పాటుకు సార్ధకత

- ప్రజల సమస్యలపై పోరాటాలకు తగ్గేది లేదు : కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి నాయక్

కారేపల్లి, జూన్ 9 (మనం న్యూస్): ఎందరో పోరాటం, బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నినాదానికి సార్ధకత చేకూరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేనటువంటి విధంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, ఓటింగ్ ఉన్నదని నాయకత్వం లోపంతో పార్టీకి ఎదురు దెబ్బలు తగిలాయని ఈ విషయాన్ని గుర్తించిన అధిష్టానం క్షేత్ర స్థాయిలో నాయకత్వం కోసం లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం తోనే కర్ణాటక ఎన్నికలలో అద్భుతమైన విజయాలు సాధించిందని ఇదే పంథాలో తెలంగాణ రాష్ట్రంలో సైతం కొనసాగించి రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగానే వైరా నియోజకవర్గ ఎల్డిఎం కోఆర్డినేటర్ దుంపటి నగేష్ విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీలను కమిటీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు పార్టీకి సంధానకర్తగా ఉండే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. తొమ్మిదేళ్లు గడిచినా అనేక ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కాలం గడుపుతుంది అన్నారు. వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు, కారేపల్లి , ఏన్కూరులలో పోడు భూముల సమస్య నిత్యం రగులుతూనే ఉంటుందని ఖమ్మం వచ్చినప్పుడు సభలో కుర్చీ వేసుకొని మరీ సమస్య పరిష్కరిస్తానన్న కేసీఆర్ కి ఇంతవరకు కుర్చీ దొరకలేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాలలో పోడు రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పిన కేసీఆర్ ఇటీవల కాలంలో 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తానని చెబుతున్నారని మరి మిగిలిన ఏడు లక్షల ఎకరాలలో వ్యవసాయం చేసుకుంటున్న



పోడు రైతుల పరిస్థితి ఏంటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల రుణమాఫీ చేయలేని కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి సొమ్మును తీసుకొని వెళ్లి పంజాబ్ రాష్ట్రంలోని రైతులకు పరిహారం కింద ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. మిగులు బడ్జెట్గా ఏర్పడిన రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందన్నారు. ఇటీవల ప్రకటించిన కులవృత్తుల వారికి లక్ష రూపాయల సహాయం అనేది ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఉందన్న విషయం ప్రజలందరూ గ్రహించాలన్నారు. దళిత బంధు అని అటహాసంగా ప్రారంభించిన కేసీఆర్ తూతూ మంత్రంగా అమలు చేసి ఇప్పుడు బీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అని మరొక కొత్త మోసానికి తెర తీశారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాబోయేది ఎన్నికల కాలమని బంగారు తెలంగాణ కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని ఆ దిశగా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురా లు పగడాల మంజుల, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, నాయకులు సురేందర్ మనియార్, దారావత్ బద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ బూబ్, పోలగాని శ్రీనివాసరావు, ఈసాల ఛాయాదేవి, ఈసాల వెంకటేశ్వర్లు, సంగు నాగయ్య, పురం గోవర్ధన్, నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

- నకిలీ విత్తనాలను ఎరువులను అరికట్టాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవునురి మధు




ఆళ్లపల్లి, జూన్ 9 (మనం న్యూస్) : మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆఫీసులో అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గం సమావేశం శుక్రవా రం బత్తిని సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరా వు, జిల్లా అధ్యక్షులు బట్ట సురేష్, మండల కార్యదర్శి నరేష్ పాల్గొని వారు మాట్లాడారు. రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని, కల్తీ విత్తనాలు ఎరువులు పురుగుల మందులు మార్కెట్లోకి రావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 21 మంది సభ్యులతో అఖిలభారతం రైతు కూలీ సంఘం మండల కమిటీని ఏన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుకూలి సంఘం నాయకులు అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన రేగా



కరకగూడెం జూన్ 9 (మనం న్యూస్): కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీలో సుమారు 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంఎల్ఏ రేగా కాంతారావు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా చాలా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే మండలంలో బిటి రోడ్లు సిసి రోడ్ల నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిపోయిన అటువంటి పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా బ్రిడ్జిల నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ నాయకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## కుల, చేతి వృత్తిదారులకు ఆర్థిక సాయం

బూర్గంపాడు, జూన్ 9 (మనం న్యూస్) : బీసీల్లోని కులవృత్తుల్లో ఉన్న వారికి, చేతివృత్తిదారులకు పనిముట్లు, ముడిసరుకు కొనుగోలుకు బ్యాంకు లింకేజీ లేకుండా రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మహోన్నత నిర్ణయం మేరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని 9 మంది లబ్ధిదారులకు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అందచేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువైన చెక్కులను కలెక్టర్‌తో కలిసి రేగా కాంతారావు అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఎంపిడిఓ వివేక్ రామ్, పంచాయితీ రాజ్ ఎఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనండి.. బహుమతులు పొందండి

- టీపిసిసి సభ్యురాలు, జెడ్పీటిసి సున్నం నాగమణి



ములకలపల్లి, జూన్ 9(మనం న్యూస్): హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్లో పాల్గొనాలని శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గం ఎల్డిఎం ఇంచార్జ్ ఏనుగుల అర్జునరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏనుగుల అర్జున్ రావు, జడ్పీటీసీ సున్నం నాగమణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్ లో రిజిస్ట్రేషన్ కొరకు 7661899899 నెంబర్కు మిసిడ్ కాల్ ఇవ్వడం ద్వారా లింక్ పంపించడం జరుగుతుందని,ఆ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 17 జూన్ 2023,ఆన్లైన్ పరీక్ష: 18 జూన్ 2023 ఉదయం 10.00 గం,, నుండి సాయంత్రం 6.00 గం,, ల వరకు.అర్హత వయస్సు 16 నుండి 35 సం,,.సమయం 60 ప్రశ్నలు 60 నిమిషాలు గా ఉంటుందని తెలిపారు.ఈ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొన్న వారికి మొదటి బహుమతి లాప్ టాప్ , రెండో బహుమతి స్మార్ట్ ఫోన్ ,మూడో బహుమతి ట్యాబ్లెట్. అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్ అందించబడును. అసెంబ్లీ నియోజకవర్గానికి 40 ప్రోత్సాహ బహుమతులు కూడా కలవు. 10 స్మార్ట్ వాచీలు, 10 ఇయర్ బడ్స్, 10 హార్డ్ డ్రైవ్లు,10 పవర్ బ్యాంకులు కలవు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాండ్ర.ప్రభాకరరావు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పుష్పాల.హనుమంతు, ఎండి అంజుమ్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు, పామర్తి కృష్ణారావు, పాలకుర్తి భూషణం, కొండ్రు రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణ యుగం..

- బీజేపీకి సంక్షేమం, సంస్కారం తెలియవు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 9 (మనం న్యూస్) : తెలంగాణ సీఎం కెసిఆర్ పాలనలో సంక్షేమానికి స్వర్ణ యుగంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అధికారుల కష్టం, ప్రజా ప్రతినిధుల ఆలోచన వల్లే రాష్ట్రం సంక్షేమ రంగంలో నెంబర్ వన్‌గా నిలిచింది అని చెప్పారు. బీజేపీకి సంస్కారం, సంక్షేమం రెండూ తెలియవని విమర్శించారు. ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ఎంగిలి చేతితో మెతుకులు వేసేలా పెన్షన్‌లు ఇచ్చారని, కానీ మన తెలంగాణలో అమ్మ ప్రేమ లాగా కడుపు నింపే విధంగా పెన్షన్‌లు ఇచ్చుకుంటున్నామన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా నడిపల్లిలో జరిగిన సంక్షేమ సంబరాల్లో పాల్గొని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మాట్లాడారు. సబ్బండ వర్గాలు చల్లగా ఉండాలని అమలు చేసే కార్యక్రమాలే సంక్షేమ కార్యక్రమాలని, నిరుపేదలు ఆత్మాభిమానంతో బ్రతికేలా చేయటమే నిజమైన సంక్షేమమని అన్నారు. జిల్లాలో 10వేల మంది ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్నామని, ఎంతో మంది కిడ్నీ పేషంట్‌ల కోసం జిల్లాలో 33 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని, అది సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని అన్నా రు. జిల్లాలో 96 వేల మంది బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ అంటే మా వాడు అని రైతులు గర్వంగా చెప్పుకుం టున్నరని, విత్తు నాటే దగ్గర నుండి పంట చేతికి వచ్చేవరకు రైతులకు అండగా ఉంటున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. జిల్లాలో 2 లక్షల 60 వేల మందికి రైతు బంధు ఇస్తున్నామని, ఇప్పటివరకు రూ. 2385 కోట్ల రూపాయలు రైతు బంధు ద్వారా అందించామని వివరించారు.

## నూతన సహకార బ్యాంకు ప్రారంభోత్సవం

- సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడింది
- సహకార సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది



ఎలిగేడు, జూన్ 9, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్పు తానుపర్తి భాను ప్రసాద్‌రావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో 60 లక్షల సహకార బ్యాంకు నిధులతో నిర్మించిన నూతన సహకార బ్యాంకు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి 40 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ సహకార బ్యాంకు వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి 36 బ్యాంకులో ఉన్న వ్యవస్థ 72 శాఖలుగా విస్తరించింది అన్నారు. సహకార సంఘాల్లో కొత్తగా 4000 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని స్వయం ఉపాధి లోన్లు ఎస్బిఐ బ్యాంకుల కన్నా సహకార బ్యాంకుల్లోనే ఎక్కువ ఇచ్చామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కొనుగోలు చేయని విధంగా వరి కొనుగోలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహకరించకునాన రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం రైతుల పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తూ ఉన్న కొంతమంది ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకుని ప్రభుత్వాన్ని విమర్శలు చేస్తున్నారని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతులకు కనీసం మద్దతు ధర చెల్లించడంలో విఫలం చెందారని విమర్శించారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిందని అది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య, సర్పంచి గొల్లె కావేరి భూమేష్, సింగిల్విండో చైర్మన్లు పుల్లూరి వేణుగోపాల్ రావు, గోపు విజయభాస్కర్ రెడ్డి, ఎంపిటిసి సావిత్రమ్మ, వైస్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు పిగిలి రమేష్, కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారా యణరావు, పెద్దపల్లి డిసిఓ విచల్ బోస్, డిడిఓ నాబార్డ్ కరీంనగర్ జయప్రకాష్, ధూళికట్ట బ్యాంక్ మేనేజర్ రమేష్, గర్రెపల్లి చైర్మన్ సందీప్‌రావు, కేడిసిసి డైరెక్టర్ చిన్న బొంకూరు సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రావులతో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయం

- అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్
- స్వర్గ యుగాన్ని తలపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన



నిజామాబాద్, జూన్ 9 (మనం న్యూస్) : ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం ద్యేయమని అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని ని జామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం న్యూ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం లో గ్రామాలు పచ్చని పంట పొలాలతో వర్ధిల్లుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తూ అనేక రకాల సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. బిసి కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి 1 లక్ష రూ.ల రుణ సహాయం అందిస్తున్నామన్నారు. వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు, కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఆసరా పింఛన్లు ఇస్తూ భరోసా కల్పిస్తుందన్నారు. విద్య, ఉపాధి, వ్యవసాయం, పరిశ్రమలు, సాగునీటి రంగం ఏ రంగంలో అయిన తెలంగాణ రాష్ట్రం గడిచిన 9 ఏండ్లతోఎంతో ప్రగతి సాధించిందన్నారు. అనంతరం వెనుకబడి తరగతులు కుల వృత్తుల వారికి చేయూతగా ప్రభుత్వం అందిస్తున్న 1 లక్ష రూ. ఆర్థిక సహాయం చెక్కులని పంపిణీ చేశారు. గొల్ల కుర్మా సోదరులకు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ ,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్‌లు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిన రాష్ట్రం తెలంగాణ

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్, జూన్ 9 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమంతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సంక్షేమ సంబురాల కార్యక్రమంలో ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రవేశపెడుతున్న ప్రాజె క్టులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేయడానికి వచ్చిన మహరాష్ట్రాకు చెందిన సర్పంచుల బృందం శుక్రవారం హుజురాబాద్ నియోజక వర్గంలో పర్యటించింది. అనంతరం ఏర్పాటు చేసిన సంక్షేమ సంబురాల కార్యక్రమాని హజరైనారు. ఈ సందర్బంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించేలా సంక్షేమ కార్యక్రమాలను రూపొం దించంతో పాటు, సబ్బండవర్గాల ప్రజల ప్రశంసలను పోందారన్నారు. ఒక్క హుజురాబాద్ నియోజక వర్గంలోనే పెట్టుబడి సాయంక్రింద 523.72 కోట్లు, 34వేల మందికి 8వందల కోట్లు విద్యూత్ సబ్సిడిని అందించా రన్నారు. 50 యూనిట్లలోపు కరెంటును వాడుకునె వారికి 162 కోట్ల సబ్సిడిని, ఎస్సి, ఎస్టీ లలో 250 యూనిట్లు వాడుకునే వారికి, మరియు నాయిబ్రాహ్మనులకు, రజకులకు 968 కోట్ల కరెంటు సబ్సిడిని అందించారని తెలిపారు. ఒక్క కరెంటుపైనె 1776 కోట్లు ఖర్చుచేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా వివిధ కారణాలతో చనిపోయిన 840 మంది రైతుల కుటుంబాలకు రైతుభీమా పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి 5లక్షల చోప్పున 42 కోట్లు ఖర్చుచేసిందని తెలిపారు. అదేవిధంగా విశ్వవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన దళితబందు పథకం ద్వారా నియోజక వర్గంలో 18021 మంది లబ్ధిదారులకు 18వందల 20 కోట్లు మంజూరు చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 10వేల మందికి 88 కోట్ల 20 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. 44166 మంది పెన్సన్ లబ్ధిదారుల కొరకు దాదాపు 10 కోట్లు ప్రతినెల సంవత్సరానికి 120 కోట్లు, గోర్రెల పంపిణి పథకం ద్వారా 102 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను విజయ వంతం చేయడంలో ఆహర్ని షలు కృషి చేసిన అధికారులకు, వారి సిబ్బందికి దన్యావాదాలను తెలియ జేశారు. అంతకుముందు హుజురా బాద్ నియోజక వర్గంలో వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన యూనిట్లను, లబ్ధిదారులను మహరాష్ట్ర ప్రజాప్రతినిధులు కలిసారు. కార్యక్ర మంలో చివరగా వివిద సంక్షేమ శాఖల లబ్ధిదారులకు ప్రోత్సహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురా బాద్ మున్సిపల్ చైర్మన్ గందే రాదిక శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ అధికారి నాగార్జున ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులది కీలక పాత్ర

- జర్నలిస్టులందరికీ ఒకే చోట ఇళ్ల స్థలాలు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 9 (మనం న్యూస్) : తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులది కీలక పాత్ర అన్నారు. ఎమ్మెల్సీ కవిత అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆమె చెప్పారు. చాలా కాలంగా అనేక మంది జర్నలిస్టులు సొంత ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటున్నారని ఆమె గుర్తు చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత గుండారం శివారులో జర్నలిస్టు కాలనీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం 11 ఎకరాలు కేటాయించామని కవిత చెప్పారు. చిరకాల స్వప్నం నెరవేరడంతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ విఠల్ రావు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్,బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ విజి గౌడ్, మేయర్ నీతూ కిరణ్‌నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే ట్రాక్టర్లపై చీటింగ్ కేసు నమోదు

- సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల, జూన్ 9 (మనం న్యూస్) : నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్ల పై తిరిగే ట్రాక్టర్స్ పై చీటింగ్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ నంబర్,నెంబర్ ప్లేట్ లు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్న ట్రాక్టర్స్ మరియు ట్రాలీలపై గత మూడు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 513 వాహనాలను గుర్తించి వాహనాదారులకు జరిమానా విధించి, ట్రాక్టర్స్ డ్రైవర్స్‌కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్ల పై తిరుగుతే చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాక్టర్స్ డ్రైవర్స్ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని, ఇష్ట రీతిన వేగంగా డ్రైవింగ్ చేస్తూ తోటి వాహదారులకు, ప్రజలకు, పాదాచారులను భయబ్రాంతులకు గురి చేసిన, మైనర్ డ్రైవింగ్ చేసిన, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనం నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గీతా కార్మికులకు రుణాలు ఇవ్వాలని తాడిచెట్టు ఎక్కి నిరసన



కాల్వశ్రీరాంపూర్, జూన్ 9 మనం న్యూస్ : బీసీ కులాలకు ప్రభుత్వ మిచ్చే లక్ష రూపాయల సబ్సిడీ రుణం గీతా కార్మికుల కూడా ప్రభుత్వం వర్తింప చేయాలని కోరుతూ మండల కేంద్రంలో గీతా కార్మికులు తాటిచెట్టు ఎక్కి నిరసన తెలిపారు. శుక్రవారం గీతాకార్మికులు ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గీతా కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుతం కులవృత్తి అంతరించి పోతుందని ఎందరో గీతా కార్మికులు కులవృత్తి లేక రోడ్డు మీద పడ్డారు అన్నారు. తాడి చెట్ల మోగి పురుగు సోకి ఎన్నో ఇప్పటికే అంతరించి పోయాయని, మా గీతా కార్మికుల పిల్లలు చదువుకొని వృత్తి పని చేయలేక ఏపని దొరకక ఇబ్బంది పడుతున్నారు అన్నారు. అన్ని కులాలకు కుల వృత్తుల కోసం సభ్యులు ఇచ్చినట్టే మా గౌడ కులస్థులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతమిచ్చే రుణాలలో లక్ష రూపాయలు గౌడ కులస్థులకు ఇచ్చి ఆదుకోవాలని లేనిచో గీతా కార్మికులం ఏకమై ఉద్యమం చేయక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు మెట్టు రవి,పొట్యాల మొండయ్య, భూషణవేన లక్ష్మణ్, బొబ్బిలి రాజయ్య, కలవల రాజయ్య, బొబ్బిలి శ్రీనివాస్, నరసయ్య, కలువల శ్యాం, నవీన్, వినయ్, సాగర్, తదితరులు ఉన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



సుల్తానాబాద్, జూన్ 9, మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల గౌడ వీధికి చెందిన పూదరి స్వప్న రమేష్ గౌడ్‌ల కూతురు సుమన్య వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కేసిఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా వెంటనే స్పందించి కేసిఆర్ సేవాదళం నాయకుల ద్వారా వారికి ఆర్థిక సహాయం,చీర శుక్రవారం అందజేశారు. పెద్దపల్లి జిల్లా యువ నాయకులు బొద్దుల లక్ష్మణ్‌ని అడిగిన వెంటనే స్పందించి సహాయం అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పెళ్లి కూతురు తల్లిదండ్రులు,గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి,కేసిఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు,ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంత య్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్లా నాయకులు అమరగాని శ్రీనివాస్‌గౌడ్, పొన్నం సంపత్, ముత్యం వినోద్‌గౌడ్ పాల్గొన్నారు.

# నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ
- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, జూన్ 9 (మనం న్యూస్) : కరీంనగర్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పౌర సరఫరాలు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ తో కలిసి 21,40 డివిజన్లలో పర్యటించారు. మొదటగా 40 వ డివిజన్ లో స్థానిక కార్పోరేటర్ కోటగిరి భూమా గౌడ్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 26 లక్షల నిధులతో బ్యాంక్ కాలనీ రోడ్ నెంబర్ 3, మెహర్ నగర్ రోడ్ నెంబర్ 2 కాలనీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం 21 వ డివిజన్ సీతారాంపూర్ లో స్థానిక కార్పోరేటర్ జంగిలి సాగర్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 66.50 లక్షల సాధారణ నిధులతో మంచి నీటి సరఫరా పైపులైన్, డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. పనులను నాణ్యత తో వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ నగరం మీద ఉన్న ప్రేమతో వేల కోట్ల



నిధులు అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి విడుదల చేయడంతో అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు కావల్సిన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కరీంనగర్ నగరాన్ని హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన రెండో నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. అప్పటికే పెద్ద ఎత్తున వివిధ అభివృద్ధి పనులతో నగర రూపు రేఖలు మారిపోయాయని తెలిపారు. కరీంనగర్ ను పర్యటక నగరంగా తీర్చిదిద్దేందుకు కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసి... డైనమిక్ లైటింగ్ సిస్టమ్ తో సుంధరంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ నెల 21 వ తేదీన కేబుల్ బ్రిడ్జ్‌ని ఐటీ పురపాలక శాఖ మంత్రి తారకరామారావు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. మరో వైపు మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి తో కరీంనగర్ నగరం పూర్తి స్థాయిలో పర్యటక కేంద్రం మారబోతుందన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్ లో దేశంలో ఎక్కడ లేని విధంగా అధునీక టెక్నాలజీ తో కూడిన అతి పెద్ద మ్యూజికల్ వాటర్ పౌంటెన్ నిర్మాణం కూడ చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగరం రాబోయే రోజుల్లో పర్యటక కేంద్రం గా చిత్రసీమ షూటింగ్ లకు స్పాట్‌గా మారుతుందన్నారు. కరీంనగర్ ను బావి తరాలకు గోప్ప నగరంగా అందిస్తామని భావి తరాల భవిష్యత్తు కోసమే పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, కార్పొరేటర్లు తోటరాములు, తుల రాజశ్వరీ బాలయ్య, కోల మాలతి సంపత్, బోనాల శ్రీకాంత్, జంగిలి ఐలేందర్ యాదవ్, గుగ్గిళ్ళ జయశ్రీ, గందె మాధవి, ఎస్ ఈ నాగమల్లేశ్వర్ రావు, ఈఈ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



కరకగూడెం జూన్ 9 (మనం న్యూస్): పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్ జరగనున్న జిల్లా పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా ఆత్మీయ సమ్మేళనం, జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బరపటి ప్రసాద్, జిల్లా కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అనంతారం, భట్టుపల్లి, కరకగూడెం, పినపాక, మణుగూరు మండలాల్లో పర్యటించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్ నిర్వహించనున్న పురగిరి క్షత్రియ అంఘం ఆత్మీయ సమ్మేళనం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంను జిల్లా కులస్తులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల అధ్యక్షులు చిట్టి వెంకటేశ్వర్లు, అత్తె నాగేశ్వరరావు, తిప్పని శ్రీనివాస రావు, కొమ్మ ప్రసాద్, అత్తె సత్యం, వైద భిక్షపతి, మణుగూరు మండల అధ్యక్షులు చిట్టి మల్లేష్, బైరిశెట్టి సూర్యం, పూజారి వెంకన్న, చిట్టి శ్రీను, ముద్దం సతీష్, బిల్ల సత్యం, చిట్టి నర్సయ్య, అత్తె సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి స్ఫూర్తితో తనయుడు ఆదర్శం

- పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన సర్పంచ్ కొండ బాల వెంకన్న



తిరుమలాయపాలెం, జూన్ 9 (మనం న్యూస్) : తిరుమలాయపాలెం గ్రామంలో 1981, 82 సంవత్సరంలో అప్పటి, సర్పంచ్ స్వర్గీయ కొండ బాల రామనాథం ప్రత్యేక కృషితో ప్రజా సమస్యలు తెలుసుకొని, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇప్పిచ్చి, అప్పటి ప్రభుత్వ సమక్షంలో, ఇల్లు కట్టించి నాడు. అప్పటినుండి ఇప్పటివరకు, ఇంటి స్థలం లేక ఇల్లు లేక, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తండ్రి స్ఫూర్తితో వారి కుమారుడైన ఇప్పటి సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రత్యేక కృషితో, ఇంటి స్థలం లేని కుటుంబాలకు, సీఎం కేసీఆర్ ఆశీ స్సులతో, మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డితో మాట్లాడి మారెమ్మ తల్లి గుడి దగ్గర, సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ తాత మధుగారు సమక్షంలో, ఇల్లు లేని పేద కుటుంబాలకు, ఇల్లు కట్టుకొనుటకు, ఇంటి స్థలం పట్టాలు ఇచ్చినారు. అందుకుగాను ,సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లుకి, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌కి, తిరుమలయపాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జామాయిల్ మొక్కల పెంపకానికి బీపీఎల్ ప్రోత్సాహకం




ములకలపల్లి, జూన్ 9(మనం న్యూస్): భద్రాచలం పేపర్ బోర్డు రైతులకు జమాయిల్ మొక్కల పెంపకం కోసం ఉచితంగా ఇస్తున్నట్లు ప్లాంటింగ్ ప్రాంతీయ మేనేజర్ జితేందర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మంపేటలో జరిగిన జమాయిల్ రైతుల సమావేశంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు రైతులు జామయిల్ మొక్కలు కొనుగోలు చేసి సొంత ఖర్చులతో సాగు చేసేవారని ప్రస్తుతం బీపీఎల్ ఈ ఏడాది నుంచి రైతులకు ఉచితంగా మొక్కలు అందించడమే కాకుండా ప్రోత్సాహకంగా ఒక్కో ఎకరానికి రూ.4500 నేరుగా రైతులకు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని రాష్ట్రం మనదే

- తెలంగాణలో అన్ని కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు
- గొర్రెల పెంపకంతో గొల్లకురుమలు ఆర్థికంగా బలోపేతం
- ప్రతి పక్షాలు అర్థంలేని ఆరోపణలతో కుల వృత్తులను కించ పరుస్తున్నారు
- దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా విమర్శలకు దిగుతున్న నేతలు
- చివరి లబ్ధిదారుడి వరకు పుర్తిస్థాయిలో గొర్రెలను అందజేస్తాం
- రెండో విడుత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి గుంటకండ్ల

సూర్యాపేట, జూన్ 09 మనం ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకు ప్రభుత్వం ప్రోత్సహాకాలు కల్పిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని టేకుమట్ల గ్రామంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధ్యక్షత వహించిన రెండో విడుత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పొట్టేలు మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గొర్రెలను గొర్ల కాపరులు పెంచగలి తే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్స హాకాలను చూసి ఓర్వలేక గొర్లు, బర్రెలు అంటు వక్ర బాష్యాలు చెబు తున్నారని విమర్శించారు. కుల వృత్తులు చేసుకుంటమంటు ముందుకు వచ్చే వారికి చేయుతనివ్వడం ప్రభుత్వ ధర్మమని, అధికారంలో ఉండ గా ఆ ధర్మాన్ని విస్మరించి ఆధర్మంగా గత ప్రభుత్వాలు పాలించినందు నే తెలంగాణలో ఆకలి చావులు, ఆత్మహత్యలను సంభవించాయని మండిపడ్డారు. అటువంటి సంక్షోభం నుండి తెలంగాణాను గట్టెక్కించిన ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సంక్షేమం గురించి ఏనాడు పట్టించుకోని నేతలు దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా విమర్శలకు దిగుతున్నారన్నారు. అర్థం తెలియని వారే అడ్డదిడ్డంగా మాట్లాడి కుల వృత్తులను కించ పరుస్తారని, గొర్రెల పెంపకం మున్ముందు రాష్ట్రానికి పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు.గొర్రెల పంపకానికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే వేసులు బాటు ఉందని, అందులో మొదటిది తోళ్ల పరిశ్రమ, మరోకటి మాంసాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు వీలుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. చివరి లబ్ధిదారుడివరకు గొర్రెల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల లో పాల్గొని తిరుగు ప్రయాణం చేస్తున్న సమయంలో దాసాయిగుడెం చెరువు వద్ద మత్స్యకారులు చేపలు పడుతుండటం గమనించిన మంత్రి వారి వద్దకు వెళ్లి పట్టిన కొర్రమేను చేతిలో పట్టుకుని మురిసిపోయారు. గతంలో చెరువులలో నీరు లేక చేపలు ఉండేవికావని, ప్రభుత్వం



ఏర్పడిన తర్వాత మత్స్యకారుల జీవితాలలో వెలుగు నిండాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటిసి జీడిబిక్షం, పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు: మంత్రి

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబురాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజల అభిరుచి మేరకు సంక్షేమ పథకాలు అనేకంగా అమలు చేస్తున్నామని, గత పాలనలో ప్రజలు ఎన్నో కష్టనష్టాలను బరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసిఆర్ ఉన్నత ఆలోచనలతో వ్యవసాయ, విద్యుత్ రంగాలకు పెద్ద పీఠ వేసి రైతుల కళ్లల్లో ఆనందం చూశారని, అదేవిధంగా మిషన్ భగీరథతో ఇంటింటికి త్రాగునీరు, రైతుబంధు, దళితబంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్, గృహాలకు, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల ఆత్మహత్య లులేని రాష్ట్రం తెలంగాణనే అని గర్వంగా తెలిపారు. దాదాపు 34వేల కోట్లతో ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అందించామని, నెర్ర బారినేలలో కాళేశ్వర జలాలతో పుష్కలంగా రైతుకులకు సాగునీరు అందించామని, దీంతో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టామన్నారు. అనంతరం గిరిజన అభివృద్ధిశాఖ ద్వారా 5 లక్షల నిధులతో సుపర్ మార్కెట్ ఒక్కొక్కరికి లక్ష రూపాయల చోప్పున చికెన్, మటన్, టిఫిన్ హోటళ్లను పెట్టుకునేందుకు చెక్కులను అందజేశారు. అదేవిధంగా కుల వృత్తులకు నూరు శాతం సబ్సిడీతో లక్ష చోప్పున 6గురు లబ్ధిదారులకు చెక్కును పంపిణి చేశారు. దీంతో పాటు పేట నియోజకవర్గానికి చెందిన 215 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలద్వారా రూ. 2, 16, 00,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, స్థానిక జడ్పీటిసి జీడిబిక్షం, జడ్పీసీఈఓ సురేష్, డీఎస్పీ నాగభూషణం, ఎంపిపిలు నెమ్మాది బిక్షం, రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 పరీక్షకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

- పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించవద్దు
- జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్ బ్యూరో, జూన్ 9 (మనం న్యూస్) : జూన్ 11న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరి పరీక్ష జిల్లాలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ఆడిటోరియంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన ఉదయం 10.30గంటల నుండి మధ్యా హ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతా వరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిం చారు. 34 కేంద్రాల్లో 16829 మంది అభ్యర్థులు పరీక్షను రాయ నున్నారని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్షకు ముందుగా మాక్ డ్రిల్ నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో



10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్‌ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిం చరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపును నిర్వహించాలని, అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఎదైన ఒరిజినల్ గుర్తింపు కార్డును పాన్ కార్డు మినహా వెంటతీసుకురావాలని సూచించారు. పరీక్షకు ముందు ఒయంఆర్, హాల్ టికెట్ పై బబ్లింగ్ గురించి అభ్యర్థుకు తెలియజేయాలని తెలిపారు. టీఎస్పీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లని మంచీనిటిని అందుబాటులో ఉంచాలని, ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్, ఏఓ జగత్ సింగ్, చీఫ్ సూపరింటెండెంట్లు, లైసన్ అధికారులు, సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

# దేశంలో ఇక ఈ‘సీన్’

న్యూఢిల్లీ : లోక్సభ, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా తొలి దశ పరిశీలన ఆరంభం అయింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎంలు), పేపర్ట్రయల్ మెషిన్స్ చెక్ చేపట్టారు. ఎటువంటిలోపాలు వీటిలో తలెత్తకుండా ముందుగా చూసుకుంటారని అధికార వర్గాలు శుక్రవారం తెలిపాయి. వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా 2024 లోక్సభ ఎన్నికలు జరుగుతాయి. అంతకు ముందు ఈ ఏడాది చివరిలోగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు చేపడుతారు. ఈ విధంగా ఇది భారీ ఎన్నికల కసరత్తు అవుతుంది. ఇవిఎంలు పనితీరు, ఓటర్లు ఓటు నిర్ధారణ పత్రాలను ముందుగా పరిశీలించుకుంటారని వెల్లడైంది. దీనిని ఫస్ట్ లెవల్ చెక్ (ఎఫ్ఎల్సి) ప్రక్రియగా పిలుస్తారు. ఇందులో భాగంగా నమూనా ఎన్నికలు అంటే మాక్ పోల్స్ నిర్వహిస్తారు. ఇది దేశవ్యాప్త కార్యక్రమం. ఎఫ్ఎల్సిని కేరళలోని అన్ని నియోజవర్గాలతో పాటు దశలవారిగా పలు ప్రాంతాల్లో చేపడుతారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం ఉన్నతాధికారి ఒకరు శుక్రవారం తెలిపారు. కేరళలోని వయనాడు లోక్సభ స్థానంలో మాక్పోల్ ప్రక్రియ జరుగుతున్న విషయాన్ని విలేకరులు ప్రస్తావించారు. క్రిమినల్ పరువు నష్టం దావాలో రాహుల్ గాంధీ దోషిగా ఖరారయి, ఎంపిగా అనర్హత వేటుకు గురయ్యారు. ఇక్కడ ఎన్నికల ఏర్పాట్లను విలేకరులు ప్రశ్నించారు. అయితే ఇటువంటి ప్రక్రియ కోసం ఇసి ఎప్పటికప్పుడు కార్యక్రమం ఖరారు చేసుకుంటుందని, దీనిని రాష్ట్రాల ఎన్నికల సంఘాలు చేపడుతాయని, అక్కడ జరిగే నమూనా ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏదీ లేదని ఎన్నికల సంఘం తెలిపింది.

## కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం

- అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు
- తెలంగాణ పథకాలు అమలయివుంటే దేశం దశ మారేది
- సిద్దిపేటలో నిర్వహించిన సంక్షేమ ఉత్సవాల్లో మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, జూన్ 9 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం అని మంత్రి హరీశ్ రావు అన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు తీస్తున్నాయన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలయి ఉంటే ఇవాళ దేశం దశ మారేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రెండు, మూడు రోజులకు ఒకసారి మంచి నీళ్లు వచ్చేవి, ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచి నీళ్లు ఇస్తున్నామని వెల్లడించారు. నేరుగా పొయ్యి దగ్గరకే తాగునీరు వస్తున్నదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో అత్తా కోడళ్ల పంచాయితీలు బందయ్యాయని చెప్పారు. వృద్ధులు, వికలాంగులకు ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. గాంధీ భవన్‌లో కూర్చుంటే కాంగ్రెస్ వాళ్లకు అర్థంకాదని, ఊర్లోకి వచ్చి అవ్వ, తాతలను అడిగితే తెలుస్తుందన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సిద్దిపేటలో నిర్వహించిన సంక్షేమ ఉత్సవాలకు మంత్రి హరీశ్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణలో తప్పా బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. పెద్ద కొడుకులా వృద్ధులకు పెన్షన్లు అందిస్తున్నారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో వెలుగులు నిండాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 12 లక్షల 71 వేల మంది ఆడబిడ్డలకు మేనమామలా పెండ్లి చేశారని తెలిపారు. తొమ్మిదేండ్లలో ఆసరా పెన్షన్ల కింద 59 వేల కోట్లు అందించామన్నారు. అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సిద్దిపేటలో 12 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేశామన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ ఏర్పడిందన్నారు. సిద్దిపేటను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని వెల్లడించారు. పట్టణంలోని కోమటి చెరువు సర్వాంగ సుందరంగా తయారైందని, చెరువ వద్ద త్వరలో డైనోసర్ పార్క్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో 33 వేల పడకలు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు.

# సమస్యలపై కేంద్రంతో చర్చిస్తా

- ఆయిల్ ఫామ్ రైతులకు ఎంపీ నామ భరోసా

ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్): గిట్టుబాటు ధరకు సంబంధించి తెలంగాణా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. తెలంగాణా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులు హైదరాబాద్‌లో ఎంపీ నామ నాగేశ్వర రావును కలసి సమస్యలను వివరించి వినతపత్రం అందచేశారు. ఈ సందర్భంఆ ఎంపీ నామ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే పలు విడతలుగా కేంద్రం దృష్టికి తీసికెళ్లడం జరిగిందని అన్నారు. మళ్లీ కేంద్రంతో మాట్లాడతానని చెప్పారు. ఉత్పత్తి వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి, గిట్టుబాటు ధర పడిపోవడంతో ఆయిల్ ఫామ్ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని రైతు ప్రతినిధులు ఈ సందర్భంగా ఎంపీ నామ దృష్టికి తీసికెళ్లారు. ఆయిల్ పామ్ , ఇతర నూనె గింజల రైతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్న క్రూడ్ పామ్ ఆయిల్ (సీపీవో) సుంకం రహిత దిగుమతి గురించి నామ దృష్టికి తీసు కొచ్చారు. ఎఫ్ఎఫ్బీ ధర 2022 మే నెలలో టన్నుకు రూ. 23,635/- తగ్గిందన్నారు. సెప్టెంబరు 2022 నాటికి రూ. 13,000/ - కు ధరలు తగ్గిన ఫలితంగా తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. 2019-20లో 49 శాతం ఉన్న దిగుమతి సుంకాలు ఏప్రిల్ 2022 నాటికి జీరో చేయ బడ్డాయని, దీనికి తోడు ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు ధరలు భారీగా తగ్గినప్పటికీ దేశీయ రైతులను రక్షించడానికి ఎటువంటి దిగుమతి సుంకాలు విధించబడలేదని రైతు ప్రతినిధులు నామకు తెలిపారు. సీపీవో ధర కోసం దిగుమతి సుంకాన్ని కొనసాగించాలన్నారు.రూ. 1,20,000/- ద్వారా ఆయిల్ పామ్ , ఇతర నూనెగింజల పంటల సాగు ఖర్చు కవర్ చేయబడుతుందని చెప్పారు దిగుమతి సుంకాలను నియంత్రించడానికి, దేశీయ రైతులను అనవసరమైన విదేశీ పోటీ నుండి రక్షించడానికి ‘డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం‘ను రూపొందిం చేలా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని నామను కోరారు. ఆయిల్పామ్ పంటను ప్రవేశపెట్టిన సమయంలో లాభదాయకమైన ధరను అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి, తర్వాత విస్మరించిందని అన్నారు. దీని వల్ల ఆయిల్ పామ్ రైతులు చాలా నిరాశ చెందుతున్నారని రైతు ప్రతినిధులు నామతో అన్నారు ఈ 32 సంవత్సరాలలో, ధర పడి పోయిన కారణంగా భారత దేశంలోని రైతులు 1,20,000 ఎకరాలకు పైగా ఆయిల్పామ్ తోటలను తొలగించారన్నారు. భారత దేశంలోని రైతులు ఇండోనేషియా, మలేషి యాలోని అటవీ తోటలతో పోటీ పడే పరిస్థితి లేదన్నారు. 2017 సంవత్స రంలో, ఆయిల్పామ్ రైతులు సీఏసీపీ కి ప్రాతినిధ్యం వహించి ఆయిల్పామ్ సాగు ఖర్చుకు సంబంధించి ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ (ఎఫ్ఎఫ్బి) ప్రతి టన్నుకు 13,000 చెల్లించేలా అంగీకరించిం దన్నారు. కానీ ఇప్పుడు ఎరువులు, ఇతర ఇన్పుట్ ఖర్చులు 100 శాతం పైగా పెరిగాయని, ఎఫ్ఎఫ్బి యొక్క ప్రతి టన్నుకు ఉత్పత్తి వ్యయం రూ.19,000లు దాకా పెరిగిందని చెప్పారు.



అయితే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆచరణీయ ధర సూత్రంలో గింజల విలువను కలిగి ఉండదని, రైతుల వాటాల విషయంలో కూడా ఇబ్బందికర పరిస్థితులు గురించి, నామ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించి కేంద్రం తీసు కొచ్చిన జీవో వల్ల తెలంగాణ రైతులకు తీవ్ర నష్ట దాయ కమని చెప్పి, తాము కేంద్రం ఇచ్చిన జీవోను వ్యతి రేకించినట్లు చెప్పారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (ఎన్ఎంఇఓ- ఓపి) కింద 2021-22 మధ్య కాలంలో ఆమోదించబడిన ప్రకారం, భారత ప్రభుత్వం ఇప్పుడు ఎఫ్ఎఫ్బి ధరను టన్ను రూ. 13,346 లుగా చేసిందని తెలిపారు. ఈ ధర 01.11. 2022 నుండి 31.10.2023 వరకు అమలులో ఉంటుందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంతో ఎంవోయూపై సంతకం చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఈ వయ బిలిటీ ధర చెల్లింపు వర్తిస్తుంద వివరించారు. మన రాష్ట్ర ఆయిల్ ఫామ్ రెతులకు నష్టం వాటిల్లుతుఒడడంతో తెలంగాణా ప్రభుత్వం కేంద్రం తీసుకొచ్చిన ఈ ఫార్ములాను వ్యతిరేకించి, ఎంవోయూ కు అంగీకరించ లేదని రైతు ప్రతినిధులు నామకు వివ రించారు. ఎంపీ నామను కలసిన వారిలో రైతు నాయకులు బండి భాస్కర్ తదిత రులు ఉన్నారు.



# డబ్ల్యూటీసీ ఫైనల్ సమరం

కష్టాల్లో టీమిండియా

ఆస్ట్రేలియా 469 ఆలౌట్, భారత్ 151/5

లండన్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ సమరంలో గురువారం రెండో రోజూ కూడా టీమిండియాకు కష్టాలు తప్పలేదు. ఆస్ట్రేలియాను తొలి ఇన్నింగ్స్లో 469 పరుగులకే ఆలౌట్ చేసిన ఆనందం ఎక్కువ సేపు నిలువలేదు. తర్వాత మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన టీమిండియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి 38 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. ఇక ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరును అందుకోవాలంటే భారత్ మరో 318 పరుగులు చేయాలి.

సీనియర్ బ్యాటర్ అజింక్య రహానె (29), వికెట్ కీపర్ శ్రీకర్ (5) క్రీజులో ఉన్నారు. కాగా, ఓపెనర్లు రోహిత్ శర్మ (15), శుభ్మన్ గిల్ (13) విఫలమయ్యారు. సీనియర్లు చటేశ్వర్ పుజారా (14), విరాట్ కోహ్లి (14)లు కూడా నిరాశ పరిచారు. అయితే కీలక ఇన్నింగ్స్ ఆడిన జడేజా 7 ఫోర్లు, ఒక సిక్సర్తో 48 పరుగులు చేశాడు. అంతకుముందు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో 469 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్ (163), స్టీవ్ స్మిత్ (121) సెంచరీలతో రాణించారు. వికెట్ కీపర్ కారీ (48)కు తనవంతు పాత్ర పోషించాడు. భారత బౌలర్లలో సిరాజ్ నాలుగు, షమి, శార్దూల్ చెరో రెండేసి వికెట్లు తీశారు.

## టెస్టుల్లో మూడేళ్లుగా దిగజారుతున్న కోహ్లీ, పుజారా బ్యాటింగ్ సగటు



న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీ, చటేశ్వర్ పుజారా భారత క్రికెట్ జట్టుకు ఎంతో విలువైన ఆటగాళ్లు. కోహ్లీ అన్ని ఫార్మాట్లలో తన సత్తా చాటుతుండగా.. పుజారా టెస్టు క్రికెట్కు ఎంతో ప్రత్యేకమైన ఆటగాడు. అయితే, ఈ ఇద్దరు బ్యాటర్లు గత మూడేళ్లుగా టెస్టు క్రికెట్లో పెద్దగా రాణించలేకపోతున్నారు. 2020 నుంచి ఇప్పటివరకు వారి గ్రాఫ్ వరుసగా పడిపోతూ వస్తున్నది. ప్రస్తుతం లండన్లోని ఓవల్ స్టేడియంలో భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న వరల్ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో కూడా ఈ ఆటగాళ్లిద్దరూ విఫలమయ్యారు. ఇద్దరూ కేవలం 14 చొప్పున పరుగులు చేసి పెవిలియన్కు వెళ్లిపోయారు. ఇలాంటి ఆటతీరు వల్లే ఈ ఇద్దరు క్రికెటర్ల బ్యాటింగ్ సగటులు రోజురోజుకు పడిపోతున్నాయి. టెస్టుల్లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ సగటు 2020లో 53.62గా ఉండేది. కానీ ఇప్పుడది 48.72కు పడిపోయింది. అదేవిధంగా పుజారా బ్యాటింగ్ సగటు కూడా 2020లో 48.66గా ఉండేది. కానీ ఈ మధ్యకాలంలో పేలవమైన ఆటతీరుతో ఇప్పుడది 43.70కు దిగజారింది.

## కోర్టు ఆదేశిస్తేనే.. బ్రిజ్‌ను అరెస్టు చేస్తారు

### కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ: కోర్టు ఆదేశాల ప్రకారమే రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ అరెస్టు ఉంటుందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. డాక్టర్ కర్నీ సింగ్ షూటింగ్ రేంజ్లో జర్నలిస్టులతో ఆయన మాట్లాడుతూ.. మహిళా రెజ్లర్లు చేసిన డిమాండ్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అయితే బ్రిజ్ భూషణ్ అరెస్టు మాత్రం కోర్టు ఆదేశాల ప్రకారమే జరుగుతుందని ఆయన అన్నారు. లైంగికంగా వేధింపులకు పాల్పడిన బ్రిజ్ను అరెస్టు చేయాలని రెజ్లర్ సాక్షి మాలిక్తో పాటు ఇతర రెజ్లర్లు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. రెజ్లర్లతో జరిగిన భేటీలో కుదిరిన ఒప్పందం ప్రకారం కట్టుబడి ఉన్నామని, జూన్ 15వ తేదీన బ్రిజ్పై ఛార్జీషీట్ దాఖలు అవుతుందని, ఒకవేళ ఆయన్ను అరెస్టు చేయాలని కోర్టు ఆదేశిస్తే, అప్పుడు దాన్ని ఎవరూ ఆపలేరని ఠాకూర్ తెలిపారు.

## ఒత్తిడిని తట్టుకోవడంలో విఫలం

### హర్భజన్ సింగ్



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరుగుతున్న డబ్లూటిసి ఫైనల్లో టీమిండియా ఒత్తిడిని తట్టుకోవడంలో విఫలమైందని భారత మాజీ స్టార్ బౌలర్ హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు. తొలుత బౌలింగ్లో ఆ తర్వాత బ్యాటింగ్లో భారత్ తేలిపోయిందన్నాడు. పెద్ద పెద్ద టోర్నీల్లో భారత్ తడపడుతుందనే విషయం మరోసారి రుజువైందన్నాడు. ఆస్ట్రేలియాపై ఆరంభంలో పైచేయి లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోవడంలో టీమిండియా బౌలర్లు విఫలమయ్యారన్నాడు. పేలవమైన ఫీల్డింగ్ దీనికి తోడు కావడంతో తొలి రోజు భారత్ భారీగా పరుగులు ఇచ్చుకుందన్నాడు. అయితే రెండో రోజు బౌలర్లు విజృంభించడంతో మళ్లీ ఆధిపత్యం చెలాయించే ఛాన్స్ భారత్కు దక్కిందన్నాడు. అయితే దీన్ని భారత్ తనకు అనుకూలంగా మార్చుకోలేక పోయిందన్నాడు. టాపార్డర్లోని నలుగురు తక్కువ స్కోరుకే ఔట్ కావడంతో భారత్ మెరుగైన స్కోరును సాధించడంలో విఫలమైందన్నాడు. ఒకవేళ ఓపెనర్లతో పాటు కోహ్లి, పుజారాల ఎవరో ఒకరూ నిలదొక్కుకుని ఉంటే మ్యాచ్ పరిస్థితి మరోలా ఉండేదన్నాడు. ఇక చాలా ఏళ్లుగా భారత్ ప్రధాన టోర్నీలలో ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయలేక పోతుందన్నాడు. కిందటిసారి కూడా డబ్లూటిసి ఫైనల్లో పేలవమైన ఆటతో న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైందన్నాడు. అంతేగాక టి20 వరల్డ్కప్లలో కూడా భారత్ అంతంత మాత్రంగానే రాణించిన విషయాన్ని హర్భజన్ గుర్తు చేశాడు. భవిష్యత్తులోనైనా ఆటగాళ్లు మెగా ఈవెంట్లలో ఆత్మవిశ్వాసంతో ఆడేలా వారిని తీర్చిదిద్దాలన్నాడు. ఈ బాధ్యత కోచ్లతో పాటు కెప్టెన్, సీనియర్ ఆటగాళ్లపై ఉంటుందన్నాడు. ఇక డబ్లూటిసి ఫైనల్లో మళ్లీ పుంజుకోవడం భారత్కు అంత తేలికేం కాదని హర్భజన్ స్పష్టం చేశాడు.

## పిల్లలతో నయన.. పిక్!



స్టార్ హీరోయిన్ నయనతార మరియు ఆమె కవలలు ఉయిర్ మరియు ఉలాగ్ లు ఉన్న పిక్ చాలా బాగుంది. నయనతార తన పిల్లలను చూస్తూ ఆనందంతో ఉంది. నయన్ భర్త, ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ ఈ రోజు వారి మొదటి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఫోటోలను అభిమానులతో పంచుకున్నారు. ఎన్ ఉయిరోడా ఆధారం నీంగాల్దనేయ్యాయ్ (నా జీవితానికి నిదర్శనం నువ్వే) అంటూ నోట్ని ప్రారంభించాడు. నయన్ను ఉద్దేశించి, విఘ్నేష్ ఇలా రాశాడు, హ్యాపీ ఫస్ట్ ఇయర్ మ్యారేజ్ యానివర్సరీ. లవ్ యు తంగమే (బంగారం). అందరి ప్రేమ మరియు ఆశీర్వాదాలతో మా జీవితాన్ని ప్రారంభించాం. చాలా దూరం వెళ్లాలి. 2022లో ఈ రోజున మహాబలిపురంలో నయన్, విఘ్నేష్ పెళ్లి చేసుకున్నారు. గత ఏడాది అక్టోబర్లో ఈ జంట తమ కవలలు పుట్టినట్లు ప్రకటించారు. సరోగసీ ద్వారా తమ కవలలు జన్మించారు.



## భారీ ఛాన్స్ కొట్టేసిన పూజా

మొన్నటి వరకు సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ అంటే టక్కున గుర్తొచ్చే పేరు పూజా హెగ్డే. ఆమె సినిమా చేసిందంటే కోట్లు కొల్లగొట్టడం ఖాయం అనే మాట కూడా అప్పట్లో వినిపించింది. స్టార్ హీరోలు సైతం ఏరి కోరి పూజానే కావాలన్నారంటే ఆమె ఎంత లక్కీ చార్మో అర్థం చేసుకోవచ్చు. అయితే అదంతా రెండేళ్ల కిందటి ముచ్చట. గత రెండేళ్లుగా పూజా సినీ కెరీర్ చూసుకుంటే ఒక్క హిట్ కూడా లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్లర్' తర్వాత పూజా నటించిన 6 సినిమాలు పెవీలియన్ బాట పట్టాయి. సౌత్లో ఫ్లాపులు పలకరిస్తున్నాయని నార్త్కు వెళ్తే.. నార్త్లో కూడా ఇదే పరిస్థితి. గంపెడంతో ఆశలు పెట్టుకున్న 'సర్కస్' తొలిరోజే డిజాస్టర్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ ఘోరంగా ఫ్లాప్ అయింది.ఇక ఎంతో ఇష్టపడి కష్టపడి చేసిన 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సైతం డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. అయితే వరుస డిజాస్టర్లు పలకరిస్తున్నా పూజాకు మాత్రం అవకాశాలు కూడా బానే వస్తున్నాయి. ప్రస్తుతం పూజా హెగ్డే మహేష్ బాబు గుంటూరు కారంతో పాటు.. షాహిద్ కపూర్ 'కోయి షక్'లో హీరోయిన్గా నటిస్తుంది.. కాగా తాజాగా ఈ బ్యూటికి తెలుగులో ఓ భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. విజయ్ దేవరకొండ, పరుశురాం పెట్ల కాంబోలో తెరకెక్కబోయే సినిమాలో పూజానే హీరోయిన్గా ఎంపికయిందని టాక్. అంతేకాకుండా విజయ్ దేవరకొండనే స్వయంగా ఆమె పేరును కన్సిడర్ చేసినట్లు తెలుస్తుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే చాన్స్ ఉంది.

మనం సినిమా manamcinema



## సూపర్ స్టైలిష్ లుక్స్‌లో సూపర్ స్టార్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ సూపర్ స్టార్ మహేష్ బాబు తాజాగా గుంటూరు కారం మూవీ చేస్తున్నారు. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్గా నటిస్తున్న ఈమూవీని త్రివిక్రమ్ తెరకెక్కిస్తుండగా హారికా హాసిని క్రియేషన్స్ వారు దీనిని గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నారు. మొదటి నుండి అందరిలో భారీ అంచనాలు కలిగిన గుంటూరు కారం 2024 జనవరి 13న విడుదల కానుంది. ఇక తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు మరొక సరికొత్త బ్రాండ్ ని ఎండార్స్ చేస్తున్నారు. టెక్నో పైయింట్స్ వారి యాడ్లో నటిస్తున్నారు మహేష్. ఇక ఈ యాడ్ సందర్భంగా మహేష్ డిఫరెంట్గా కర్లీ హెయిర్ స్టైల్తో కనిపించారు. కాగా అదే లుక్లో సూపర్ స్టైలిష్ కాస్ట్యూమ్స్తో దిగిన తన పిక్స్ని కొద్దిసేపటి క్రితం మహేష్ తన సోషల్ మీడియా అకౌంట్స్లో పోస్ట్ చేసారు. కాగా ఆ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎంతో వైరల్ అవుతున్నాయి.

## రష్యాలో రికార్డు రిలీజ్‌తో పఠాన్.!




బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా స్టార్ హీరోయిన్ దీపికా పదుకోన్ హీరోయిన్ గా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ భారీ చిత్రం పఠాన్ కోసం తెలిసిందే. మరి షారుఖ్ నుంచి సెన్సేషనల్ కం బ్యాక్ గా అయితే నిలిచిన ఈ చిత్రం బాలీవుడ్ హిస్టరీ లోనే భారీ హిట్ అయ్యింది. ఇక అక్కడ నుంచి మాసివ్ కం బ్యాక్గా కూడా ఈ సినిమా నిలవగా ఈ ఏడాది ఫస్ట్ 1000 కోట్ల గ్రాసర్గా కూడా ఈ చిత్రం నిలిచింది. ఇక ఈ భారీ హిట్ ని వరల్ వైడ్ గా మరింత స్థాయిలో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. మెయిన్గా రష్యా సహా పలు కామన్వెల్త్ దేశాల్లో ఈ చిత్రం ఇప్పుడు రికార్డు రిలీజ్కి రాబోతుందట. మరి ఈ జూలై 13న అయితే ఈ చిత్రం రష్యాలో ఏకంగా 3000 స్క్రీన్స్కి పైగా రిలీజ్ కాబోతున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ చిత్రం మరో సెన్సేషనల్ రిలీజ్కి రాబోతుంది అని చెప్పాలి. మరి ఈ చిత్రం అక్కడ ఎలాంటి వసూళ్లు రాబడుతుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.